# రాజ్యము యొక్క నీతిశాస్త్రము

## Ethics of the Kingodm

## ఉపోద్ఘాతము

ప్రతి సంఘ సభ్యుడు యేసుక్రీస్తు యొక్క శిష్యుడు కావలెనని, వారిని ప్రోత్స హించుట ఈ పాఠము యొక్క గురి. "శిష్యుడు" అను తెలుగు మాట "మెథెటెస్" అను గ్రీకుమాట నుండి తర్జుమా చేయబడినది, అనగా నేర్చుకొనువాడు. మెథ్ అనగా "ప్రయత్నము ద్వారా తోడైన ఆలోచన"ను సూచించు మూలము. ప్రాథమికముగా దీనర్థము, "బోధకుని అనుసరించువాడు" -వైన్స్ ఎక్స్పోజిటరీ డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ వార్డ్స్. క్రైస్తవులు యేసునుండి నేర్చుకొనువారు మాత్రమే కాక, ఆయనను అనుసరించువారు కూడ అయి ఉన్నారు. లూకా 9:57-62 చూడండి. దేవుని రాజ్యమును బోధించుట ద్వారా "నశించిన దానిని వెదకి రక్షించు" ఆయన పనిలో మనము చేరియున్నాము (లూకా 4:43; 19:10).

దేవుని రాజ్యము, క్రీస్తు రాజ్యము మరియు దేవుని కొరకు యేసు కడుతున్న సంఘము; ఉద్దేశములో చక్కగా ఐక్యమైఉన్నాయి. "జీవాత్మలన్నిటిని" తన పిల్లలుగా కలిగియుండవలెననునది సృష్టిలో దేవుని ఉద్దేశము (కొలొస్స. 4:11; 1 థెస్స. 2:10-14; 2 థెస్స. 1:5; ప్రకటన 12:10). తమ్మును తాము క్రైస్తవులుగా గుర్తించుకొను వేలకొలది మత ప్రజలు, రాజ్య సువార్తను ఎప్పుడు వినియుండలేదు. కొందరికి "దేవునిరాజ్యము" అను మాట మాత్రమే తెలుసు. కొంతమంది మాత్రమే రాజ్యపు జీవితముతో గుర్తింప బడియున్నారు. వారి జీవితముల కొరకు దేవుని ఉద్దేశము నందు వారి విశ్వాసమును కాపాడుకొనుటకు ప్రయాసపడుచున్న క్రైస్తవులు, "పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొంద"వలసిన అవసరమున్నది. యేసుక్రీస్తు మరియు దేవుని యొక్క ఆత్మీయ రాజ్యమును, విశ్వాసము ద్వారా-అనగా క్రైస్తవుడు దేవుని వాక్యమును వ్యక్తిగతముగా అధ్యయనము చేయుట ద్వారా వచ్చు విశ్వాసము ద్వారా మాత్రమే చూడగలడు. క్రైస్తవులు, సమర్పించుకొనిన బైబిలు విద్యార్థులు. మనకొరకు ఇతరులు చదువుటను మనమనుమతించకూడదు.

ఈ వరుస పాఠములలో, క్రైస్తవుల వ్యక్తిగత బైబిలు అధ్యయనము కొరకు వరుస అంశములు సూచించటమైనది. వరుస క్రమములో మన విశ్వాసము అభివృద్ధి చెందనట్లయితే, మన వరుస ఆలోచన క్రమములో ఇతరత్ర కొన్ని అంశములను మనము అర్థము చేసికొనలేము. "విశ్వాసములమూలముగా **అంతకంతకు విశ్వాసము** కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది" రోమా 1:17. ఉదాహరణకు, దేవుడు మనలను ఎందుకు సృజించినాడో మనమర్థము చేసికొనిన తరువాత, దేవుడు మనలను ఎలా సృజించినాడో మనమర్థముచేసికొన వలసియున్నది. అప్పుడు మనము "తప్పెక్కడ జరిగినది?" మనకు కృప ఎందుకు అవసరమైనది? అని అడుగుతాము. మానవుల నుండి కాక మనము దేవుని దగ్గర నుండి జవాబులు తెలిసికొంటాము. దేవుని జవాబులు నమ్ముటకు మనము నిర్ణయించుకొంటాము. అప్పుడు ఆయన జవాబులను మనము నమ్ముతాము. ఆయన జవాబు ఒకేసారి మన విశ్వాసమవుతుంది. ఈ పుస్తకములో వరుస వ్యూహము యొక్క ఒక ఉదాహరణ ఇది. ఫలితము క్రైస్తవుల ఆత్మీయ ఎదుగుదల. మన విశ్వాస నిర్మాణ అధ్యయనము యొక్క వరుస పద్ధతినే, ఆత్మీయ ఎదుగుదల అనుసరిస్తుంది. క్రైస్తవులు "మహిమ నుండి అధికమహిమకు" ఎదుగుతారు (2 కొరింథీ. 3:18).

ప్రభువైన యేసుక్రీస్తు మరియు అపొస్తలులు బోధించిన ఒకే ఒక సువార్త దేవుని రాజ్యమైయున్నది (మార్కు 1:14, 15; అపొ. కార్య. 1:3; 28:23, 31). మనము చదివిన దానిలోని మన విశ్వాసము మన ప్రస్తుత అధ్యయనము యొక్క స్థాయిని పెంచుతుంది. మరోప్రక్క, ఒక అంశమునందలి మన విశ్వాసలేమి ఇతర అంశములలో మన అవ గాహనను అడ్డగించవచ్చును. ఉదాహరణకు, మనలను పరిశుద్ధపరచుటలో పరిశుద్ధాత్మ యొక్క పనిని మనమర్థము చేసికొని దానియందు మన విశ్వాసముంచ లేము (లూకా 6:35, 36; 2 థెస్స. 2:13). దేవుడు ముందుగా నిర్ణయించిన ఉద్దేశము ప్రకారము వారు సృజింపబడినందున, దేవునితో కుమారత్వమును అంగీకరించుటకు అనేకమంది మత బోధకులు తిరస్కరించుటవలన, పరిశుద్ధాత్మ యొక్క పని అడ్డగింప బడుతుంది (2 కొరింథీ. 6:17, 18).

నీతి అనేది, సంబంధములలో మంచి, చెడులతో వ్యవహరించుటను గూర్చినది. ఆదాము, హవ్వలు దేవుని నిబంధనను మీరియుండకపోయినట్లయితే, ఇది మనుష్య లకు సంబంధములేని అంశమైఉండేది. చిన్న పిల్లలకు ఈ అంశముతో సంబంధము లేదు అయితే తరువాత ఉంటుంది. క్రైస్తవులు నీతి ప్రవర్తనను నిలుపుకొనుటకు చాలా కష్టపడతారు ఎందుకంటే, దేవుడు మనలను ఎందుకు సృజించెనను దానితో ఇది పొసగిఉన్నది. ప్రజలందరు ఆదామునుండి వచ్చుటవలన, ఇతర జీవాత్మలతో మన సంబంధము కొరకు నీతిప్రవర్తన మంచిదైయున్నది. వెబ్స్టర్ డిక్షనరీ ప్రకారము, నీతి అనగా న్యాయసూత్రములు మరియు నైతిక విలువలు. క్రైస్తవులు జీవనియమము లోనికి మారుట దీని నిర్వచనము. జీవాత్మలు నీతిగా ఉండాలని దేవుడు రూపించి నాడు. "-నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులైయుండుడి" 1 పేతురు 1:14. మన ఆత్మలు దేవుని దగ్గర నుండి దేవుని పోలికలో వచ్చియున్నవి. మన నీతి యొక్క యోగ్యత, మన ప్రవర్తనలో తెలియబడుతుంది. క్రైస్తవులు, పరిశుద్ధనీతిని అభివృద్ధిపరచు కొనుటకు కష్టపడుతూ ఉంటారు కనుక మన ప్రవర్తన నీతి యుక్తమై ఉంటుంది (రోమా 6:19-23).

సువార్తలలో యేసు ద్వారా దేవునిరాజ్య అంశములు బోధింపబడుచుండగా, పద్నాలుగవ పాఠము చివరిలో కొన్ని అంశముల జాబితా జత చేయబడినది. యేసు అసలైన శ్రోతలు మరియు క్రైస్తవులకు రాజు, యాజకుడుగా యేసు పరిపాలనకు సంబంధించిన అంశములతో ఈ పాఠములో సంబంధము కలుపబడినది. దేవుని రాజ్యమును గూర్చి మరియు కృపను గూర్చి క్రైస్తవ బైబిలు అధ్యయనము మనకు వేదాంతము యొక్క అవగాహనను ఇస్తుంది. యేసుక్రీస్తు మరియు దేవుని రాజ్యములో పరిశుద్ధ జీవిత నీతి సూత్రములను కూడ మన మెరుగవలసియున్నది (ఎఫెసీ. 5:5). ఈ పాఠములోని అంశములలో అధిక భాగము, క్రైస్తవుల రాజ్యనీతికి సంబంధించినవి.

## పాఠము

**1. ఐక్యత:** "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండ వలెనని........వారి కొరకును ప్రార్థించుచున్నాను" యోహాను 17:20-21.

రోమాలోని పరిశుద్ధులకు వందనములు తెలుపు "క్రీస్తు సంఘముల"తో క్రైస్తవులు గుర్తింపబడియున్నారు (రోమా 16:16). యేసు తన తండ్రి కొరకు కడుతున్న "దేవుని సంఘము" యొక్క సభ్యులముగా కూడ మనము గుర్తింపబడుచున్నాము (మత్తయి 16:18; రోమా 16:16; 1 కొరింథీ. 1:2; 10:32; 11:16; 15:9; 2 కొరింథీ. 1:1). "నేను నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పినప్పుడు, ఆయన అన్ని చేసినట్లే దీనిని కూడ తన తండ్రి కొరకు కట్టియున్నాడు. తన తండ్రికి ఒక మందిరమును కట్టుటకు సాతాను రాజ్యములో నుండి "బయటకు పిలువబడిన" మనలను యేసు ఉపయో గించుచున్నాడు. మన మనస్సులు, హృదయములలో అది నిర్మింపబడినది మరియు క్రైస్తవుల నీతి ప్రవర్తనలో అది తెలియపరచబడుతుంది (1 కొరింథీ. 3:16; ఎఫెసీ. 2:19-22). యేసు తన తండ్రి కొరకు ఒక నిత్య కుటుంబమును అభివృద్ధి చేస్తున్నాడు (హెబ్రీ. 2:10-15; 1 పేతురు 1:22-25).

పదిహేనవ పాఠము, దేవుని రాజ్యము, క్రీస్తు రాజ్యము మరియు యేసు తన తండ్రి కొరకు కడుతున్న సంఘము మధ్య సంబంధమును గూర్చినది. మూడు తత్వ ములలో దేవుని కుమారత్వ ప్రణాళిక ఐక్యతను క్రైస్తవులు గ్రహించునట్లు సహాయ పడుటకు పైన చెప్పిన "ఉపోద్ఘాతము"లో అది సంక్షేపింపబడినది. ఒక గుంపు ప్రజలు-సంఘము, సృష్టిలో దేవుని ఉద్దేశము యొక్క ఐక్య దృష్టి కలిగిలేనట్లయితే, "దేవుని రాజ్య పరిచర్యలో తగిన" సహవాస ఐక్యత ఉండదు (లూకా 9:50). అపొస్త లుడైన పౌలు మరియు ఫిలిప్పీలోని సంఘము మధ్య సంబంధము, ప్రభువు రాజ్యము - సంఘము యొక్క భూసంబంధ పౌరసత్వము యొక్క ప్రాథమిక సంబంధమునకు ఒక సంప్రదాయ ఉదాహరణ. సువార్త ప్రకటించు ఉద్దేశము కొరకు, ఒక సమూహముగా ఫిలిప్పీలోని సంఘము పౌలుతో భాగస్వామ్యము కలిగిఉన్నది. ఒకరికొరకు ఒకరు పరిచర్య చేసికొనుట ద్వారా వారి అప్యాయత తెలియబడుతుంది. వారు కలిసి సంతోషించినారు, కలిసి శ్రమలు అనుభవించినారు. వారు ఒకరితో ఒకరు మరియు తండ్రియైన దేవునితో కూడ ఉత్తర ప్రత్యుత్తరములు కలిగిఉన్నారు (ఫిలిప్పీ. 1:3-8, 27-30; 2: 25-30; 4:4-7, 10, 14).

ప్రతి సభ్యుడు అందించు దాని ద్వారా సంఘము ఎలా ఒకటిగా పట్టిఉంచబడు తుందో అనుదాని విషయంలో, తమ్మును గూర్చి తమకు సరైన అవగాహన లేని క్రైస్తవులు, సంఘములో ఐక్యత అను అంశమును గూర్చి ఇబ్బంది పడతారు. ఎఫెసీ 4:14-16 చూడండి. దేవుని రాజ్యము, క్రీస్తు రాజ్యము మరియు దేవుని కొరకు యేసు కడుతున్న సంఘము మధ్య సంబంధము యొక్క స్పష్టమైన ఉద్దేశమును కూడ వారు కలిగియుండవలెను; లేనియెడల వారి బైబిలు అధ్యయనము సంబంధములేని అంశములు కలిగి ఉంటుంది. బైబిలులో ప్రతిది ఒకదానికి ఒకటి సంబంధము కలిగిఉంటుంది. ఎందుకంటే, మానవులను తాను ఎందుకు సృజించినాడు అను దానికి సంబంధించిన దేవుని కథ ఇది. సంబంధములేని అంశముల యొక్క బైబిలు అధ్యయనము, అనైక్యతను, అజ్ఞానవాదమును పెంచుతుంది. అనైక్యత, నీతిబాహ్యత యొక్క ప్రతిఫలమవుతుంది.

తమ్మును తాము సమర్పించుకొనని క్రైస్తవులు అడుగు భాగమున ఉండు అజ్ఞాన వాదులు కావచ్చును. ఇది నులివెచ్చగా నుండు ఆత్మీయ అనారోగ్యమునకు నడి పించును. "నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" ప్రకటన 3:16 అని యేసు హెచ్చరించినాడు. దేవుని జ్ఞానము ద్వారా నిర్మింపబడిన సంఘము క్రీస్తు శరీరమువలె పనిజేయుచున్నందున, ఆధీనములోలేని సభ్యుడు ఐక్యతకు ఆటంకమై యున్నాడు (1 కొరింథీ. 12:12-27). మన భౌతిక దేహములో ఒక అవయవము ఆధీన ములో లేనప్పుడు ప్రజలు తమ వైద్యుని సంప్రదిస్తారు. దురదృష్టవశాత్తు, లవొదికయ సంఘటన, "క్రైస్తవ సంఘములు"గా చెప్పబడుతున్న అనేక సంఘములలో అంగీకార యోగ్యమైన నీతిగా చెలమణి అవుతుంది. ఈ సంఘ సభ్యులనే యేసు మూడవ రకపు నేలగా అభివర్ణించినాడు (మత్తయి 13:7, 22). ప్రకటన రెండు, మూడు అధ్యా యముల క్లుప్త అధ్యయనము (పఠనము)లో, దేవుని యెదుట ఒక సంఘము ఎలా అంగీకార యోగ్యముగా ఉంటుందో యేసుక్రీస్తు నిర్ణయించి తెలియజేసినాడు. ప్రకటన 1:20లో యేసు, "ఆ యేడు దీపస్తంభములు ఏడు సంఘములు" అని చెప్పినాడు. "నీవు మారుమనస్సు పొందితేనే సరి; లేని యెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభ మును దానిచోటనుండి తీసివేతును" ప్రకటన 2:5 అని యేసు ఎఫెసీ సంఘమునకు చెప్పినాడు. ఎఫెసులోని సంఘము దాని మొదటి ప్రేమను విడిచినది. మన సొంత విశ్వాసమును

మనము పరీక్షించుకొనుచుండగా, మనము ఈ హెచ్చరికను వినవలసి యున్నది (2 కొరింథీ. 13:5). దేవుని, క్రీస్తును, పరిశుద్ధాత్మను మరియు మానవులను ప్రేమించకపోవుట అనైతికత అవుతుంది.

తరతరాలుగా మానవ జ్ఞానము ద్వారా కట్టబడిన "ఇష్టం వచ్చిన సంఘము"ల యొక్క అంశముపై మత ప్రజలు వాదించు కొంటూ ఉన్నారు. యేసు రాజ్యములోనికి మార్పుచెందిన క్రైస్తవులకు ఇది మౌన అంశము. క్రీస్తురాజ్యము కంటె సాతాను రాజ్యములో సభ్యత్వము ఎంచుకొనతగినదని నాస్తికులు మాత్రమే కచ్చితముగా వాదించగలరు. అయినప్పటికి, కొంతమంది బలమైన బోధకుల చుట్టు యేసుక్రీస్తు రాజ్యపౌరులు విడిపోవుట, అకయ సంఘములలో గొప్ప విశేషమైనది. "కొరింథీ యులకు వ్రాయబడిన పత్రికలు" అను నా పుస్తకములో, మూడవ భాగమును దయచేసి చూడండి. కొరింథులోని దేవుని సంఘ సభ్యులకు పౌలు విన్నపము వ్యక్తిగత బైబిలు అధ్యయనముపై ఆధారపడి ఉన్నది.

> *సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను, ఏకతాత్పర్యముతోను, మీరు సన్నద్ధులైయుండవలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను* 1 కొరింథీ. 1:10

సంఘ సభ్యత్వమునకు సంబంధించి, "మనస్సులో, ఆలోచనలలో సంపూర్ణ ఐక్యత" కలిగియుండుటకు, వారు పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడిన మాటలను వినవల సిన అవసరం ఉన్నది. ఆసక్తితో చదివి సంఘము కొరకు పాఠములను సిద్ధపరచు క్రైస్తవుల ఊహ ద్వారా ఇతర క్రైస్తవులు లబ్ధిపొందవచ్చును, అయితే, లేఖనార్థమును గూర్చి ఇతర వ్యక్తి యొక్క చెడులను గూర్చి; జీవమరణములను గూర్చి; దేవుడు సాతానును గూర్చి; నీతి అవినీతిని గూర్చి సత్యము ప్రశస్తమైన విషయమైయున్నది. కాబట్టి, సంఘములో బోధకులు, ఉపదేశకుల నుండి ఏమి వింటున్నారో సరిచూచు కొనుటకు నిశ్చయించుకొనుట ప్రతి క్రైస్తవుని బాధ్యతయైయున్నది. మనము **యేసు శిష్యులము** అయినట్లయితేనే ఈ పనికి యోగ్యులమై ఉంటాము. సువార్త బోధకులు, ఉపదేశకులు తమకొరకు శిష్యులను తయారు చేసికొనుటకు చూడకూడదు (1 కొరింథీ. 3:5). ఈ విషయములను గూర్చే అపొస్తలుడైన పౌలు కొరింథీ పత్రిక మొదటి నాలుగు అధ్యాయములలో మాట్లాడుచున్నాడు. ఎఫెసులో దేవుని రాజ్యమును బోధించుటకు పౌలు కొరింథును విడిచిపెట్టిన తరువాత, కొరింథులోని సంఘ సభ్యులు విడిపోవుట ప్రారంభించినారు. కొందరు వ్యక్తులు బహుగా శ్లాఘింపబడుతున్న పౌలులాంటి వ్యక్తుల జ్ఞానమునకు దేవుని వాక్యము కంటె అధిక ప్రాముఖ్యతనిస్తున్నారు (1 కొరింథీ. 1:12; 3:1-4). పౌలు ఎఫెసులో ఉన్న ప్రజలకు **దేవుని రాజ్యమును అనగా మార్గమైన దేవుని వాక్యమును** బోధించినాడు (అపొ. కార్య. 19:8-10). పరిశుద్ధాత్మకు దేవుని మనస్సు తెలుసు మరియు అపొస్తలులకు ఆజ్ఞాపించుటకు ఆత్మ యేసుక్రీస్తుతో కూడ సహకరించుచున్నాడు (యోహాను 16:13-15). యేసు తన తండ్రి చిత్తమును అర్థము చేసికొని బోధించినాడు; కాబట్టి, పౌలు అన్యులకు అపొస్తలుడుగా సేవ చేయుటకు యోగ్యుడైనందుకు, తన యోగ్యతను పరిశుద్ధాత్మకు ఆపాదించినాడు (1 కొరింథీ. 2:10-13; 2 కొరింథీ. 3:5).

ఈనాడు "క్రైస్తవ్యము" అని పిలువబడు దానిలో విభాగింపబడు సమస్యను మనము చూచుట లేదా? దేవుని మనస్సునుండి వచ్చు దాని యొక్క అర్థమును తెలిసికొనుటకు తెలివిగల మనుష్యులు "నరమాత్రుల" వైపు చూస్తున్నారు. ప్రపంచ వ్యాప్తముగా "క్రైస్తవ సంఘము" అని చెప్పబడు వాటిలో ఇది విభజనకు ఆజ్యంపోస్తున్న ప్రబలమైన అభ్యాసమైనది. సంఘములలోని సభ్యులందరు పత్రికల యొక్క భావ మును చదివి అర్థము చేసికొనవలెనని అపొస్తలుడైన పౌలు ఎదురుచూచినాడు. "మానవ ప్రమాణము ద్వారా వివేకవంతులు" కాని సంఘసభ్యుల ద్వారా కూడ అతని పత్రికలు అర్థము చేసికొనబడగలవు (1 కొరింథీ. 1:26). బాల్యదశలో ఉన్న థెస్సలొనీకయ సంఘము చేసినట్లుగా క్రైస్తవులు చేయవలెనని యేసు ఎదురుచూచు చున్నాడు;

> *పరిశుద్ధాత్మవలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యమునంగీ కరించి, మమ్మును ప్రభువును పోలి నడుచుకొనిన వారైతిరి. కాబట్టి మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి; ఎందుకనగా మీ యొద్దనుండి ప్రభువు వాక్యము మాసిదోనియలోను అకయలోను మ్రోగెను; అక్కడ మాత్రమే గాక ప్రతి స్థలమందును దేవుని యెడల ఉన్న మీ విశ్వాసము వెల్లడాయెను.* 1 థెస్స. 1:6-8

**2. బయలు పరచుట:** "తండ్రీ, ఆకాశమునకును భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలుపరచినావని నిన్ను స్తుతించుచున్నాను" మత్తయి 11:25.

మన ఉద్దేశము: "జ్ఞానులు వివేకులు యేసును ఎందుకు అనుసరించలేక పోయిరి?" "పసిబాలురు" అని తర్జుమా చేయబడిన "నెపియోస్ (nepios) అను గ్రీకుమాటను గూర్చి యేసు భావమేమైయుండును? నెపియోస్ అనగా క్రొత్తగా పుట్టిన శిశువు అని అక్షరార్థము; అయితే, అది మత్తయి 21:16లో వాస్తవముగా చిన్నపిల్లలను సూచించుటకు వాడబడినది. యేసు అలంకారికముగా మాట్లాడియుండవచ్చును; అనగా, ఆయన "మానవ జ్ఞానము" ద్వారా "జ్ఞానులు వివేకులు" అయిన వారికి విరుద్ధముగా అజ్ఞానులు అనగా దేవుని వాక్యము వినుటకు తమ్మును తాము తగ్గించు కొనిన వివేకులను గూర్చి మాట్లాడి ఉంటాడు (యాకోబు 1:5; 4:6). "చిన్నబిడ్డవలె దేవుని రాజ్యము అంగీకరింపనివాడు దానిలో ఎంత మాత్రమును ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" లూకా 18:17 అని యేసు చెప్పినప్పుడు ఆయన చిన్న పిల్లలను

గూర్చేమాట్లాడినాడు. యేసు తన సొంత పట్టణ ప్రజలకు స్థానిక సమాజమందిర ములలో దేవుని రాజ్యమును ప్రకటించుట ప్రారంభింపక ముందు ఆయన పరిచర్య ప్రకటనను ఆలోచించుట, మనకు సహాయకరముగా ఉండవచ్చును.

> *ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలో నున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగిన వారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు.*
> *లూకా 4:18, 19*

యేసు బోధలు వినుటలో తప్పిపోయిన ప్రజలను గూర్చి ఆయన సంభాషణను అనుసరించి "దేవుని స్తుతించు యేసు ప్రకటనను" మత్తయి వ్రాసియుంచినాడు. కొందరు బాప్తిస్మమిచ్చు యోహాను దయ్యము పట్టిన వాడనిరి మరికొందరు యేసును తిండిబోతనిరి (మత్తయి 11:18; లూకా 7:33, 34). యేసు గలిలయలోని అనేక పట్టణములలో ఎన్నో అద్భుతములు చేసి, బోధించినప్పటికి, వారు మారుమనస్సు పొందలేదు (మత్తయి 11:20-24). ప్రజలు ఆయన బోధలను తిరస్కరించినప్పుడు, యేసు అప్పుడు, ఇప్పుడు కూడ బాధపడతాడు. అదే సమయములో ఆయన ముఖ్య ముగా అన్యులలో విశ్వాసమును కనుగొని నప్పుడు ఆశ్చర్యపడతాడు (లూకా 7:9). ప్రజలు దేవుని క్రొత్త నిబంధనను విని, మారుమనస్సులో దానినంగీకరించి, వారి గత పాపముల క్షమాపణ కొరకు బాప్తిస్మము పొందినప్పుడు, ఇప్పుడు కూడ యేసు మరియు పరలోక సమూహము సంతోషిస్తారు (లూకా 15:7, 10, 31, 32). ప్రజలందరు ఆయన బోధలు వినవలెనని యేసు కోరుకొనినప్పటికి, "మానవ జ్ఞానము" ప్రకారము "జ్ఞానులు, వివేకులు" అయినవారు ఆయన శిష్యులు కాలేరని ఆయనకు తెలియును (1 కొరింథీ. 1:20-25; 1 తిమోతి 2:4). ఆత్మసంబంధమైన తత్వములను గూర్చి మానవ జ్ఞానమును అంగీకరించుట నీతిబాహ్యతయైయున్నది. దేవుని రాజ్యములో జీవమును గూర్చి దేవుని జ్ఞానమును అంగీకరించుట నీతియుక్తమైయున్నది.

వ్యక్తిగత జీవితమునకు మరియు సంఘజీవితమునకు అన్వయించగల దేవుని జ్ఞానము ఉన్నది (1 కొరింథీ. 1:30; 2:6-10). మనము ఆత్మీయ సత్యమును నేర్చుకొనిన తరువాత, క్రైస్తవులు ఆత్మీయ జ్ఞానమును కలిగియుండవచ్చును. ఆత్మీయ సత్యమును మనము కలిగియున్న తరువాత మాత్రమే, మన భౌతిక జీవితములో మనమెదుర్కొను విషయములలో వాటితో వ్యవహరించుటకు దేవుని జ్ఞానమును అడుగవచ్చును (యాకోబు 1:5-7). జీవిత అనుభవములకు సత్యమును అన్వయించుటకు సహాయపడుటకు మనము దేవుని ప్రార్థించవచ్చును. మనలో ప్రతి ఒక్కరిలో ఆయన సృజించిన సహజ అవసరతల కొరకు తృప్తిని వెదుకుచుండగా మనము ఆయన జ్ఞానము కొరకు కూడ దేవుని అడుగవచ్చును.

యేసు, "ఈ తరమువారి " విశ్లేషణను, "అయినను జ్ఞానమని దాని సంబంధులం దరినిబట్టి తీర్పుపొందును" లూకా 7:31, 35 అను దానితో ముగించినాడు. క్రైస్తవలో కము అని చెప్పబడినవారు, "పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారు మనస్సుపొంద" నవసరమైయున్నది. ఇప్పుడు క్రైస్తవులని గుర్తింపబడుతున్న ప్రస్తుత తరమువారు వారి పిల్లలైయున్నారు. వారు యేసు స్వరూపములోనికి మార్చబడలేదు. ఇది వారి ప్రవర్తన ద్వారా తెలియజేయబడినది. లైంగిక అవినీతి కలిగియుండుట, దురాశ, విగ్రహారాధన అనునవి అనైతిక చర్యలు (1 కొరింథీ. 5:9; 6:9-11). మత నినాదములను పూసుకొని సంఘములు తరచుగా సాంఘిక క్లబ్బులుగా పనిజేస్తున్నాయి. వారు ప్రభువు పేరట నిధులు సేకరించి వారి కొరకు వాటిని ఖర్చుపెట్టుకొంటారు. వ్యక్తిగత సభ్యులవలెనే సంఘము కూడ స్వార్థముతో ఉన్నది.

యేసు పరలోకమునకు తిరిగివెళ్ళి ఇప్పటికి దాదాపు రెండువేల సంవత్సరములు అవుతుంది, అయితే "మతములన్నింటితో దేవుడు సంతోషముగా ఉన్నాడు" అనునది మత రాజకీయ దృక్పథమైయున్నది. యేసు బోధించిన నీతిశాస్త్రము "సంకుచితమనస్త త్వముగా" పేరుపెట్టబడినది. "క్రైస్తవ నీతిశాస్త్రము" అని పిలువబడునది, విగ్రహారాధిక లోకము యొక్క స్థాయికన్న తక్కువకు పడిపోయినది. తమకు తాము సంఘములని పేరు తగిలించుకొనిన నిర్వాహక గుంపులు సొదొమ గొమొఱ్ఱా సంస్కృతిని హత్తు కొన్నాయి (ఆది. 19:1-5; రోమా 1:24-28). అనేక సందర్భములలో విశ్వాసులు "బయటకు పిలువబడిన వారై" యున్నారు, అయితే అది వ్యతిరేక క్రమములో సంభవిస్తుంది. వారిప్పుడు, వెలుగులో నుండి చీకటిలోనికి-క్రీస్తు రాజ్యమునుండి మరల సాతాను రాజ్యము లోనికి పిలువబడియున్నారు. ఒక సమస్య రుజువుగా ఉన్నది: ఇంకా సాతాను రాజ్యములో నివసిస్తున్న ప్రజలకు, దేవుని రాజ్యము మరియు మానవు లను సృజించుటలో దేవుని ఉద్దేశము బోధింపబడుట లేదు. అపొ. కార్య. 26:16-18లో యేసు అపొస్తలుడైన పౌలుకు ఇచ్చిన ఆజ్ఞను దయచేసి మరొకసారి ఆలోచించండి.

జీవిత అనుభవములకు క్రమశిక్షణతో సత్యమును అన్వయించుట జ్ఞానము. "జ్ఞానులు, వివేకులు" అంగీకరించని బయ ల్పాటు, యేసు బయలు పరచిన జీవ మును గూర్చిన సత్యమైయున్నది. లోకము మరణమును జీవమని పిలుస్తుంది (యోహాను 5:24; ఎఫెసీ. 2:1-3; 1 యోహాను 2:15-17). "జ్ఞానులు, వివేకులు" అయిన ప్రజలు తమ సొంత జ్ఞానము ద్వారా వెదకుతున్న సత్యమును యేసు బోధించి బయలు పరచినాడు. దేవుని "తత్వము యొక్క మూర్తిమంతము"ను ప్రత్యక్షపరచుట ద్వారా జీవాత్మలందరియొక్క జీవమును గూర్చిన సత్యమును యేసు బయలు పరచినాడు (యోహాను 1:3-5, 12, 13; హెబ్రీ. 1:1-3). "దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానముచేత దేవుని ఎరుగకుండినందున, సువార్త ప్రకటనయను వెఱ్ఱి తనముచేత

నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను" 1 కొరింథీ. 1:21. "క్రీస్తు దేవుని శక్తియును దేవుని జ్ఞానమునై యున్నాడు" 1 కొరింథీ. 1:24.

"శుభవార్త" లేక "సువార్త" అనుమాటలు మనము వినినప్పుడు చాలామంది ఏమి ఆలోచిస్తారు? బహుశ, సిలువ: పౌలు నొక్కి చెప్పినది అది కాదా? "నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" 1 కొరింథీ. 15:3, 4. దీనికన్న ఇంకా మంచివార్త ఉన్నదా? యేసు మూడు సంవత్సరములకు పైగా బోధించిన దానిలో ఆయన బయలు పరిచినదంతా సిలువేనా? యేసు సిలువను గూర్చి ప్రకటిస్తూ వెళ్ళడా లేక దేవుని రాజ్యమును గూర్చా? యేసు మూడు సంవత్సరములకు పైగా మరియు దేవుడాయనను భౌతిక జీవమునకు తిరిగి లేపిన తరువాత నలభై దినములు దేవుని రాజ్యమును గూర్చి బోధించినాడు. క్రొత్త నిబంధనలో తెలియజేయబడిన "ఉపదేశ క్రమమును" అంగీకరించిన వారి లోక పాపముల కొరకు ఆయన సిలువపై మరణించి నాడు (రోమా 6:17). సృష్టిలో ఇది దేవుని ఉద్దేశము కాదు; అయితే, ఆయన నిత్య రాజ్యములో పిల్ల లను కలిగియుండు ఆయన ఉద్దేశము నెరవేర్చబడుటకు అవస రమైన దేవుని కృపను, సిలువపై తన్నుతాను అర్పించుకొనిన యేసుక్రీస్తు బలి ఇచ్చినది.

**బయలుపరచబడిన** సత్యము క్రొత్త నిబంధనలో జీవనియమమై ఉన్నది (హెబ్రీ. 8:10-12). చాలాభాగము వరకు, క్రొత్త నిబంధనలో బహిరంగముగా ప్రకటింపబడిన భాగము మాత్రము, "వారి పాపములను ఇకను జ్ఞాపకము చేసికొనను." అర్థ సత్యములు అసత్యములు. అబద్ధములాడుట అనైతికము. "క్రైస్తవ సమాజము" అని చెప్పబడిన మాట దేవుని క్రొత్తనిబంధనకు తెలియదు మరియు యేసు మన "జీవ నియమము" ఎలా అయ్యాడో వారికి అర్థము కాలేదు. వారికి సిలువపై ఉన్న యేసు మాత్రమే **తెలియును.** యేసు రాజు, యాజకుడు అయినప్పటికి కూడ; ఆయన అధిపతి మరియు రక్షకుడు కాబట్టి మనము ఈ రెండు పాత్రలను ప్రకటించవలసియున్నది (అపొ. కార్య. 2:32-35; 5:31; హెబ్రీ. 4:14-16). క్రైస్తవుల కొరకైన కృప "క్రీస్తునందు" రాజ్యములో ఉన్నది. "కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు" రోమా 8:1. ఇది క్రైస్తవుల కొరకు పనిజేస్తున్న యేసు యాజకత్వము. "క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాప మరణముల నియమము నుండి నన్ను విడిపించెను" రోమా 8:2. ఇది యేసు పరిశుద్ధాత్మ సహకారముతో రాజుగా పనిజేస్తున్న దాని ఫలితమైయున్నది. సాతాను లోక శక్తులకు విరుద్ధముగా యేసు నడిపిస్తున్న యుద్ధ తంత్రము, "పాప మరణముల" నుండి మానవుల ఆత్మలను రక్షించుటయైయున్నది. ఈ యుద్ధములో పరిపక్వత చెందిన ప్రజల పాత్ర, వారి గత పాపముల క్షమాపణ కొరకు బాప్తిస్మము పొందకముందు వారి మనస్సులలో నూతన నిబంధనను అంగీకరించుట. దేవుని నూతన నిబంధన ప్రకారము నిరంతరము జీవించుట క్రైస్తవుల భాగమైయున్నది. మనలో క్రీస్తు స్వరూపము ఏర్పడుటకు మన హృదయములు మనస్సులు తెరచినవారు, ఏకకాలములో యేసు శీలము వ్యక్తిత్వ ములో ఆయన స్వరూపములోనికి మారుతారు. ఆయన జీవము మన జీవితములకు వెలుగైయుండుట వలన ఇది సంభవిస్తుంది (రోమా 8:29; గలతీ. 4:19). పైన చెప్పి నవి, ఆదివారము ఆరాధనను ఆచరించుట, "పుల్‌పిట్ బోధకుల" మాటలు వినుట మరియు మన పాపములన్ని క్షమించమని దేవుని అడుగుట కంటె ఎంతో ఎక్కువ కలిసి ఉన్నది. బైబిలు బోధకుడు తన స్థితిని నిలుపుకొనుటకు వారు అర్థము చేసికొనిన బయలుపాటును నిలిపిఉంచుట అనైతికము (2 తిమోతి 4:1-5).

ఈ పుస్తకములో నొక్కిచెప్పబడినదంతా, దేవుని రాజ్యము, క్రీస్తురాజ్యము మరియు దేవుని కొరకు యేసు నిర్మిస్తున్న సంఘము, ప్రజలు అర్థము చేసికొనదగిన విధముగా బయలుపరచబడలేదు. మాటలు చెప్పబడినవి, కాని యేసుక్రీస్తు ద్వారా బయలుపరచబడినట్లుగా, దేవుని రాజ్య సందేశము తెలియపరచబడలేదు. ఇప్పుడు యేసుక్రీస్తు రాజ్యములో దేవుని పిల్లలుగా ఉండుటకు, స్పష్టమైన ఆహ్వానముతో దేవుని రాజ్యము పాపులకు బయలుపరచబడలేదు; కాబట్టి, విశ్వాసులలో దేవుని రాజ్యము ఒక శక్తిగా మారలేదు. యేసు చెప్పిన "పసిబాలురు" బయలుపాటును పొందారు: ఆ విధముగా, "మార్పునొంది బిడ్డలవంటి వారు" అయిన పరిపక్వత చెందిన ప్రజలు దేవుని రాజ్యమునకు సంబంధించిన బయలుపాటును పొందుతారు. మత్తయి 18:3 చూడండి. వారు ఇప్పుడు కాలములో దేవునిపిల్లలు అయినారు కనుక, క్రీస్తురాజ్యములో పౌరులుగా ఉండుటకు మరియు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొనుటకు, సృజింపబడినారని వారికి అర్థమయింది. గత అధ్యయన ములలో దేవుని రాజ్యము యొక్క బయలుపాటును గూర్చి తగినంత చెప్పబడినది. మనలో దేవుడు సృజించిన సహజ అవసరతలను గూర్చిన బయలుపాటు ఉన్నది; బాగా భక్తిగల వారితో కలిపి అనేక మత గుంపులలో అది రహస్యముగా ఉంచబడినది.

**3. సహజ అవసరతలు:** "కాబట్టి ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో ఏమి ధరించు కొందుమో అని చింతింపకుడి; అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపుతండ్రికి తెలియును" మత్తయి 6:31,32.

సామాజిక శాస్త్రవేత్తలు, చిన్నపిల్లల తల్లులు మరియు యేసుక్రీస్తు ద్వారా సహజ అవసరతల అంశము బాగుగా అర్థము చేసికొనబడినప్పటికి, మత నాయకులు ఆ అంశమును నిశబ్దము చేసినారు. కొన్నిసార్లు వారు, రహస్యమను అంగీతో విషయ ములను, ముఖ్యముగా దేవుడు మనలను ఎందుకు సృజించినాడు అను విషయము నకు సంబంధించిన స్పష్టమైన వాస్తవములను కప్పిపోకడ కలిగియున్నారు. సాధారణ పరిశీలన ద్వారా చిన్నపిల్లల సహజ అవసరతలు అర్థము

చేసికొనవచ్చును; అయితే కొన్నిసార్లు తలిదండ్రులు, స్నేహితులు విలువైన పనులు సాధించు వారి వివిధ ప్రయత్న ములలో **పరిశీలన చేయుటకు ప్రయత్నించరు.** వారు సాధించిన దాని కొరకు వారి "సన్నిహితుల"నుండి మహిమను పొందుటకు ఎలా ఎదురు చూస్తారో మనము పరిశీ లించవచ్చును. ప్రపంచమంతట పిల్లలు సాధించుటకు కష్టపడుతూ ఉంటారు: ఇందుకే గౌరవప్రదమైన సాధన సహజ అవసరతగా వర్గీకరించబడుతుంది. పిల్లలు ఏదైనా పనిని సాధించినప్పుడు ఇతరుల గుర్తింపును కోరుకొనుట సుస్పష్టము. ఇది వారికి మహిమ నిస్తుంది; కాబట్టి మహిమ కూడ ఒక సహజ అవసరతయైయున్నది. ఇవి "అంతరంగ పురుషుని" యొక్క ఉన్నతమైన అవసరతలు "ఆహారముకంటె ప్రాణ మును....గొప్పవికాదా?" మత్తయి 6:25. "ఆదామునందు" మానవులు పూర్తిగా తృప్తి చెందరు; ఎందుకంటె, "మంచి చెడులు ఎరుగు" సామర్థ్యము మనము పొంది యున్నాము. క్రైస్తవులు యేసు ప్రత్యక్షమైనప్పుడు, "మెప్పు, మహిమ, ఘనత" కొరకు పూర్తి సంతృప్తి పొందుదుమను నిరీక్షణ కలిగిఉంటారు (1 పేతురు 1:7). నిరీక్షణ జీవితమునకు అమృతము వంటిది (రోమా 8:22-25).

జీవాత్మలన్నిటిలో దేవుడు సృజించిన సహజ అవసరతలను **గుర్తించని** ప్రజలు, బోధలలో చాలా వాటిని పూర్తిగా అర్థము చేసికొనలేరు. కొన్ని లేఖనములు వారికి నిజముగా మర్మముగా ఉంటాయి. దయచేసి ఈ పుస్తకములో పండ్రెండవ పాఠమును మరల చదవండి. పాతనిబంధనలోని దేవుని కథ, మానవులలో ఆయన సృజించిన అవసరతల కొరకు ఇవ్వబడిన ఆయన నిబంధనలను గూర్చినది. నేడు జరుగుతు న్నట్లు, దేవుడు ప్రజలందరికి ప్రాథమిక అవసరతలను తీరుస్తున్నాడు, ఆయన ఉని కిని కాదన్నవారి అవసరతలు కూడ తీరుస్తున్నాడు (అపొ. కార్య. 14:14-17).

**సంగ్రహణ:**

ఆత్మకును శరీరానికిని సామర్థ్యాలు మరియు అవసరతలు అనేవి స్వాభావిక లక్షణాలుగా చేర్చబడ్డాయి. ఇవన్నియు ప్రజలలో అనేక రకాల వ్యక్తిత్వాలను, గుణ లక్షణాలను ప్రభావితము చేస్తాయి. ఈ క్రింద ఉన్న విషయాలు క్రొత్తగా జన్మించిన శిశువుతో పాటు వస్తాయి.

1. విభిన్నమైన బుద్ధి: ప్రతి కోణంలో సమానంగా మనం సృష్టించబడి యుండ వచ్చు లేదా లేకపోవచ్చు. ప్రజలు వివిధ రకాలైన బుద్ధిని కలిగియున్నారని మనకు తెలుసు.
2. భౌతిక లక్షణాలు స్వాభావికమైనవి: రంగు, రూపము, తలకట్టు మరియు వగైరా.
3. **ఆహారం, భద్రత, లైంగికవాంఛ, సాంఘీక అంగీకారము, సాధించుట మరియు మహిమ కొరకైన మన అవసరతలు గాని అక్కరలు గాని మనలోనే నిర్మితమ య్యాయి. మనం వీటిని నేర్చుకోవాల్సిన అవసరంలేదు. ప్రతి ఒక్కరూ వీటితో పాటే జన్మించారు.**
4. ఒక శిశువు ఆయా సామర్థ్యాలతో జన్మించును. ఎన్నుకోవడానికి, ఊహించుకోవ డానికి మరియు క్రియ చేయడానికి వారు సామర్థ్యాన్ని స్వేచ్ఛను కలిగి యున్నారు. వారు పరిపక్వత చెందినప్పుడు వారి మనస్సాక్షి పనిజేస్తుందనుటకు ఆధారం ఉంది. తమ్మునుతాము పరీక్షించుకోవడానికి, దేవునిచేత ఇవ్వబడిన సామర్థ్యాన్ని వారు కలిగియున్నారు. అన్ని సమయాలలో అన్నిచోట్ల ప్రజలం దరూ ఈ లక్షణాలను కలిగియుండటాన్నిబట్టి-అవి స్వాభావికమైనవని, మాన వాళి రూపకల్పనలో దేవుడే వాటిని ఉంచాడని మనం చెప్పవచ్చు. **సంగ్రహణ సమాప్తం**

వారు సృజింపబడిన విధానములోనే తృప్తిపొందుటకు దేవుని రాజ్యములోనే ప్రణాళిక ఉన్నదని, యేసు తన ప్రత్యక్ష శ్రోతలైన యూదులకు తెలియజేసినాడు (మత్తయి 6:25-34). మత్తయి తన సువార్తలో, యేసు ప్రసంగము లేక ఒకవేళ ప్రసంగములను 5-7 అధ్యాయములలో సంఘముల కొరకు సమకూర్చి వ్రాసి ఉంచాడు. ప్రతి మానవునికి ఈ బయలుపాటు అవసరమైయున్నది ఎందుకంటె, భౌతికముగా పుట్టిన దగ్గరనుండి-ఒకవేళ తల్లి గర్భములో ఉన్న వారాలలో కూడ మనమందరము సహజ అవసరతల తృప్తిని వెదుకుతున్నాము. "లోకజ్ఞానము" ప్రకారము "జ్ఞానులు, వివేకులు" అయిన వారు, వారి లోకావసరతల కొరకు తృప్తిని పొందుటలో విజయులైయుంటారు. వాస్తవానికి కొందరు, వారెదుర్కొను నియంత్రంచ లేని వ్యాకులత వలన భౌతికంగా మరియు మానసికముగా అనారోగ్యమును కొనితెచ్చు కొంటున్నారు. యేసు తన శ్రోతలను ఇలా అడిగినాడు, "ఆహారము కంటె ప్రాణమును ..... గొప్పవి కావా?" మత్తయి 6:25. భూమిపైన జీవాత్మ భద్రతకు ఆహారము ప్రాముఖ్యమైయున్నది. యేసుకు ఈ సంగతి తెలుసు, అయితే మన ఆత్మలకు మానసిక భద్రత కూడ అవసరమేనని ఆయనకు తెలుసు. అది దేవుని కుమారులుగా అభివృద్ధి చెందుటలో మన శక్తిని పొందుటకు వెదకవలసిన అవసరతకు ఉద్దేశింపబడినది. క్రైస్తవులు పరలోకములో తమ ధనమును సమకూర్చుకొనవలసిన అవసరమున్నది (మత్తయి 6:19, 20). "కొండ మీద ప్రసంగము" అను నా పుస్తకములో, మూడవ భాగము, "కోపము నుండి ప్రేమలోనికి అభివృద్ధి చెందుట" అని పేరుపెట్టబడిన ఐదవ పాఠములో చార్టును (పటము) చూడండి.

దేవుడిచ్చిన మన అవసరతలను తృప్తిపరచుటకు, యేసు రాజ్య సందేశము, దేవుని ప్రణాళికను గూర్చి, జీవనియమము వలె బహిరంగముగా ప్రకటింపబడలేదు. ఆయన పరిచర్య ప్రకటనను ఆధారము చేసికొని వారి అవసరతలను తృప్తిపరచకొనుటకు దేవుని ప్రణాళికలో ఆసక్తి కలిగియుండునట్లు "జ్ఞానులు, వివేకుల" కొరకు యేసు ఎదురుచూడలేదు. వారి అవసరతల తృప్తికి తగిన ప్రణాళికను కనుగొనుటను గూర్చి వారు ఆత్మసంతృప్తి కలిగియుండవచ్చును. వినుటకు ఆసక్తిగలవారికి సువార్త ప్రకటింపబడ వలెనని యేసు కోరుకొంటున్నాడు (లూకా 9:5) తమ లోకావసరతల కొరకు తృప్తిని పొందుటలో ప్రతిరోజు ఇబ్బందిపడుతున్న ప్రజలు వినుటకు ఇష్టపడ

తారని ఆయనకు తెలుసు. జీవనియమము; ఘనత, మహిమ, సమాధానమను మన **ఉన్నత అవసరతల యొక్క తృప్తి కొరకు నిరీక్షణ** కలిగియుండుటను గూర్చినదైయున్నది. జీవనియమము; "ఆదామునందు" మన అవసరతలైన ఆహారము, వస్త్రములు, నివాసము; మరియు మన శరీరములు పరిపక్వత చెందిన తరువాత లైంగిక అవసరతల కొరకు తృప్తిని గూర్చినదై కూడ ఉన్నది. ప్రజలందరూ వారి అవసరతల తృప్తి కొరకు చూస్తారు; కాబట్టి, యేసు "మొదట ఆయన రాజ్యమును నీతిని వెదుకుడి అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" మత్తయి 6:33 అని బోధించినాడు. యేసు తిరిగివచ్చి నప్పుడు, "సత్క్రియచేయు ప్రతివానికి.......మహిమయు ఘనతయు సమాధానము" రోమా 2:10 కొరకు మన నిత్య నిరీక్షణను నెరవేరుస్తాడు. మన ఉన్నత అవసతరలు మన అంతరంగ పురుషుని ద్వారా వెదకబడతాయి (ఎఫెసీ. 4:22-24). దేవుని రాజ్యము లోని జీవనియమ మునకు బయట తృప్తిని వెదకుట నీతియుక్తము కాదు. సాతానుడు అనేక కార్యక్రమములను అందిస్తాడు; అయితే, ఫలితము తృప్తికాదు కాని దురాశ.

దేవుని రాజ్యములో నాణ్యమైన జీవమును బోధించుటకు, యేసు తరచూ "ధనవంతులు మరియు గొప్పవారి," గతిని ఉపయోగించెడివాడు. ఉదాహరణకు, లూకా 14:7-11లో, ఒక పరిసయ్యుని ఇంటి కూడికలో అగ్రపీఠముతో ఉన్న మహిమను పొందుటకు ఆ పీఠమును ఆక్రమించినందుకు యేసు వారిని నింధించలేదని దయచేసి గమనించండి; ఎందుకంటె, ఘనత పొందుటకు మరియు తాను సాధించిన దానికి ఇతరుల ద్వారా అంగీకరింపబడుటలోని మహిమను పొందుటకు, వారిలో దేవుడిచ్చిన సహజ అవసరతలు ఉన్నవని ఆయనకు తెలియును.

మరొక సందర్భములో, భౌతిక భద్రత కొరకైన తన సహజ అవసరత కొరకు తృప్తిని కనుగొనుట ఎలాగో నేర్చుకొనిన, అయితే ఇంకా భాదపడుతున్న ఒక యువకుని యేసు ఎదుర్కొన్నాడు. "ఇదిగో ఒకడు ఆయన యొద్దకు వచ్చి-బోధకుడా, నిత్యజీవము పొందుటకు నేను ఏ మంచి కార్యము చెయవలెనని ఆయనను అడిగెను" మత్తయి 19:16. ప్రాథమిక అవసరతలు మరియు ఒకవేళ, కొంతస్థాయిలో, ఘనత, మహిమ అను అతని ఉన్నత అవసరతలకు ఈ వ్యక్తి తృప్తి కలిగియుండుట స్పష్టమవు తుంది. అయితే, మరణము తరువాత భద్రత అను అతని సహజ అవసరత కొరకు ఒక ప్రణాళికను గూర్చి అతడు యేసును అడిగినాడు. దురదృష్టవశాత్తు, నిత్య భద్రత, మహిమ, ఘనత కలిగియుండుటకు, ప్రస్తుత భద్రత, మహిమ, ఘనతకొరకైన అతని ప్రణాళికను విడిచిపెట్టుటకు అతడు ఇష్టపడలేదు. అతడు రెండు భాగముల జీవాత్మగా తన్నుతాను తెలిసికొనలేకపోయినాడు (2 కొరింథీ. 4:16-18). అతడు తన శరీరము నుండి తన్ను వేరుగా చూచుకొనలేకపోయినాడు. క్రైస్తవులు, మన శరీరములనుండి బయలు వెడలిన తరువాత, వెంటనే మన "ఆత్మల" గూర్చిన స్పష్టమైన ఆత్మీయ దృష్టి కలిగిఉండవలెను. ఇది మన ఆత్మ తిరిగి దేవుని దగ్గరకు వెళ్ళుటయైయున్నది. "మనము" అయిన మన ఆత్మలు సహజ అవసరతలు కలిగి ఉన్నవి. మన సహజ అవసరతలను తృప్తిపరచుకొనుటకు సాతాను ప్రణాళికలను "జయించినవారికి" యేసు పూర్తి సంతృప్తిని ఇస్తాడు (1 యోహాను 2:15-17). "కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి" ప్రకటన 12:9 సాతానుడు "అబద్ధములకు జనకుడు" యోహాను 8:44. లోక ప్రమాణమును బట్టి కూడ అబద్ధమాడుట అనైతికము.

> *వారు గొఱ్ఱెపిల్ల రక్తమునుబట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించి యున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు.* *ప్రకటన 12:11*

ఇక్కడ భూమిమీద తన సహజ అవసరతలన్నిటి కొరకు తృప్తిని కనుగొనవచ్చునని ఆలోచించిన మరొక ధనవంతుడున్నాడు (లూకా 12:16-21). అతని "లోక దృక్పథము" ప్రకారము, అతని భౌతిక అవసరతల యొక్క సంతృప్తి కొరకు అతని ప్రణాళిక చక్కగానే పనిజేసినది. అయితే అతనింక సంతోషకరమైన సమయములతో తన నిరంతర ప్రణాళిక తోడుండుటను గూర్చి సంబంధము కలిగి ఉన్నాడు. తన అవసరతల కొరకు తృప్తిని పొందుట యొక్క ఫలితము సంతోషమైయున్నదని అతడనుకొనినాడు, అందుకతడు తన ధాన్యము ఉంచుటకు మరిపెద్ద కొట్లను కట్టియున్నాడు. అయితే, ఎక్కడ అతని ప్రణాళిక తప్పిపోయినది? మన ఉన్నత అవసరతలు మన ఆత్మకు సంబంధించినవని గుర్తించినట్లులేడతడు. అనేక మందివలె, తన శరీరమును విడిచిన తరువాత అతని ఆత్మయొక్క అవసరతల తృప్తి కొరకు అతనికి ఏ ప్రణాళిక లేదు. అతడు తన కొట్లతో గుర్తింపబడినాడు, అయితే అతడు వాటిని తన వెంట తీసికొనిపోలేదు (1 తిమోతి 6:6-10). అతని కొట్లు లేకుండ అతని గుర్తింపు ఏమై ఉంటుంది, అతని భౌతిక గుర్తింపా లేక అతని పిన్‌కోడా? వాస్తవానికి, అతని మరణము తరువాత తన్ను తాను గుర్తించుకొనుటకు అతనికి ఏ దారిలేదు. "దేవుని యెడల ధనవంతుడు కాక తన కొరకే సమకూర్చుకొనువాడు ఆలాగుననేయుండును" లూకా 12:21. యేసు ప్రత్యక్షమై నప్పుడు, "మెప్పు మహిమ ఘనత" కొరకు తృప్తిని అనుసరించుటలో "ఆదామునందు- క్రీస్తునందు" ఉండగా దేవుని కుమారులుగా క్రైస్తవల గుర్తింపు, మన విశ్వాసములో ప్రబలమైన విషయమవుతుంది (1 పేతురు 1:7). క్రైస్తవునివలెనే, సాతానును జయించు టకు ప్రయత్నించుచుండగా, మన జీవితములో, మన సమాజములో ఒకని గుర్తింపు ప్రబలమైన తత్వమవుతుంది. పునరుత్థానమైన మన "ఆత్మల" కొరకు గుర్తింపు అనునది ఇంకా ప్రాణాధారమైయున్నది.

**4. దురాశ/లోభము:** "మీరు ఏవిధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి; ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను" లూకా 12:15

ఈ అంశము, మన అవసరతలను తృప్తి పరచుటలో దేవుని ప్రణాళికను భంగ పరచుటకు, సాతాను ప్రణాళికకు దగ్గర సంబంధము కలిగి ఉన్నది. లోభమునకు తర్జుమా చేయబడిన గ్రీకుమాట ప్లెయొనెగ్జియా (pleonexia). ఇది రెండు మాటల పదము; 1. pleon అనగా ఎక్కువ; 2. echo అనగా కలిగియుండుటకు. ఇది ఎప్పుడూ చెడు అర్థములోనే వాడబడినది ఎందుకంటె, ఇది "శరీరాశ" వర్గమునకు చెంది యున్నది. క్రైస్తవులు క్రీస్తులో బ్రతికింపబడినప్పటికి, మనము "ఆదామునందు" ఉండుటవలన, "శరీరేచ్ఛను" గూర్చి జాగ్రత్తగా ఉండవలసిన అవసరమున్నది. రోమా 13:14; గలతీ. 5:16, 17; కొలొస్స. 2:23 చూడండి. ఆత్మీయ ఎదుగుదల లేక క్రైస్తవులు పరిశుద్ధపరచబడుట యొక్క ఒక మూలకము, మన పాప స్వభావమును సిలువ వేయుటయైయున్నది (గలతీ. 5:24). అనగా దానిని బంధించుట లేక శక్తిలేనిదిగా చేయుట. యేసుక్రీస్తు మరియు దేవుని రాజ్యము యొక్క సువార్త కంటె జీవమును గూర్చిన బోధలన్ని, "శరీరేచ్ఛానిగ్రహ విషయములో ఏ మాత్రమును ఎన్నిక చేయదగినవి కావు" కొలొస్స. 2:23.

"తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడి"నప్పుడు, క్రైస్తవులు పరిశుద్ధపరచబడు ప్రణాళికకు అంతరాయము కలుగవచ్చును (యాకోబు 1:14). తన సొంత దురాశలకు అతడు/ఆమె అవకాశములు కల్పించుకొంటారు. "దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును" యాకోబు 1:15, మనము కల్పించుకొను దురాశ దీనితో ఒకటి అగునట్లు అనుమతించు దుమా? కాబట్టి, దేవుని పిల్లలను చెరబట్టుటకు "ఒకసారి కృపజూపితే ఎల్లప్పుడూ కృపజూపినట్లే" అనునది, "సాతాను పరిచారకుల" ద్వారా బోధింపబడిన దయ్యపు బోధ (2 కొరింథీ. 11:15) అని యాకోబు క్రైస్తవులకు వ్రాయు చున్నాడు.

"విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి" కొలొస్స. 3:5. మత్తయి 6:24లో ధనమును గూర్చి ఇది యేసు సూచనయై యున్నది. దేవుడు మనలో సృజించిన సహజ అవసరతల యొక్క అంశము యేసుచేత పరిచయము చేయబడిన 25వ వచనములో దయచేసి గమనించండి. చివరి విశ్లేషణలో, మనుష్యులు తమ అవసరతల తృప్తికి దేవునియందో లేక భౌతిక విషయములందో తమ విశ్వాసము నుంచుతారు. మన భౌతిక భద్రతను కాపాడుకొనుటకు తగినంత ధనము లేనందుకు ప్రజలు చింతిస్తూ ఉంటారు. క్రైస్తవులు ఎంతకాలము "మొదట ఆయన రాజ్యమును నీతిని వెదుకుతారో" అంతకాలము చింతంచవలసిన పనిలేదని యేసు చెప్పినాడు. మత్తయి 6:25, 27, 28, 31, 34లో చింతింపకూడదని యేసు మనకు చెప్పలేదు; మన వ్యాకులత పట్ల యేసు శ్రద్ధకలిగియున్నాడు. క్రైస్తవులు వ్యాకులతను ఎదుర్కొని కృంగిపోవుట కంటె యేసును విశ్వసించుట మంచిది (1 థెస్స. 4:10-12).

సహజ అవసరతల తృప్తి కొరకైన నిరీక్షణలలో, ప్రజలు చింతించుచు తప్పు ప్రణాళికలను ఎన్నుకొనవచ్చును. వారి ఎన్నిక ఒక అవసరతను తృప్తి పరచవచ్చును కాని మిగత వాటిని భంగపరుస్తుంది. యేసు మరియు దేవుని రాజ్యములోని జీవము, దేవుడు మనలో సృజించిన అవసరతలన్నిటి కొరకు నిరీక్షణను కాపాడుతుంది. యేసు ద్వారా బోధింపబడిన దేవుని ప్రణాళికలలో తృప్తి కొరకైన నిరీక్షణ, కాలములో ఇప్పుడు క్రైస్తవుల జీవితములలో దేవుని శక్తి యొక్క ప్రేరణ అవుతుంది. లోభులు ప్రతి విషయమును గూర్చి చింతిస్తారు. అయినప్పటికి, వారి గాఢమైన సమస్య దురాశయై యున్నది. దురాశ విగ్రహారాధనవుతుంది (కొలొస్స. 3:5). లోక ప్రమాణమును బట్టి కూడ దురాశ నీతి బాహ్యమని భావించబడుతుంది. అయితే విగ్రహారాధన కొన్ని దేశ ముల యొక్క సంస్కృతియై యున్నది. వారి అవసరతల కొరకు ప్రణాళికలు కలిగియున్న దేవుళ్ళకు సూచనగా ప్రజలు వారుపెట్టుకొన్న విగ్రహములవైపు చూస్తారు.

అయితే ధనము విగ్రహము ఎలా అవుతుంది? ధనము కొరకైన దురాశ విగ్రహ మెలావుతుందో మన మర్థము చేసికొనవచ్చును. అయితే వ్యక్తులు ధనమును మాత్రమే ఎలా ప్రేమించగలరు. ధనము కొరకైన ప్రజల ప్రేమ" భూమిమీద ధనము"తో సమానార్థకమైయున్నది. దేవుని ప్రేమించుట "పరలోకమందు ధనము"నకు సంబంధం చినదైయున్నది. మత్తయి 6:19-24 చూడండి. వారి విషయములో, ఇది జీవాత్మల హృదయస్థితియైయున్నది. ప్రజలు ధనమును ప్రేమిస్తారు, అయితే ఎందుకు? ఈ సూక్తిని ఆలోచించండి: "మన సహజ అవసరతల తృప్తికి, ఏదో ఒక విధముగా, మనకు సహాయపడే దానిని లేక పడువారిని ప్రజలు ప్రేమిస్తారు." ఉదాహరణకు, మన తలిదండ్రులను మనమెందుకు ప్రేమిస్తాము? మనము స్వతింత్రించుకొన్న అవసతరల తృప్తికి కొంత సమయము వరకు మనము వారి మీద ఆధారపడతాము. మన శరీరముల మరియు మనస్సుల భద్రతావసరతలను తృప్తి పరచుటకు రాత్రి పగలు మన కొరకు మన తల్లి పనిజేస్తుంది. సాధించుటకు మనమెన్నుకొను వాటితో ఆమె సహకరిస్తుంది మరియు మన లక్ష్యములో తప్పిపోయినప్పుడు కూడ ఆమె మనలను హృదయపూర్వకముగా అభినందిస్తుంది. తమ తల్లిని ప్రేమించని వారెవరు? మనలో ఆయన సృజించిన అవసరతల తృప్తి కొరకు, ఒకవేళ యేసు ఈ ఆలోచనలనే తన మనస్సులో ఉంచుకొని, దేవుడు-సిరి అను రెండు ఎన్నికలను మనకిచ్చియుండ వచ్చును.

మన విలువ పద్ధతిలో "డబ్బును ప్రేమించటం" ఎలా భాగమయిందో మన మర్థము చేసికొనవచ్చును. మన బాల్యములో, మన స్వభావము ద్వారా మన అవసరతల తృప్తి కొరకు సంతృప్తిని వెదకుతూ ఉండేవారము. ఆహారము దొరకని సందర్భములో మనము తృప్తిని కోల్పోయినప్పుడు, నిరుత్సాహపడేవారము లేక చింతించేవారము. మనము పెద్దవారమవుతుండగా మన కుటుంబ ఆర్థిక పరిస్థితిని గూర్చి ఎరిగినవారమై మన ఆహారమును మన ఆర్థిక స్థితికి కలుపుతాము. మన కుటుంబ సంభాషణలో, ధనమునకు సంబంధించిన విషయము మరియు

"అవసరతలు" తరచుగా ఒకదానితో ఒకటి కలిసియున్న అంశములవుతాయి. కాబట్టి, కుటుంబ అవసరతలు అడ్డగింపబడి నప్పుడు లేక అలా అనుకొన్నప్పుడు, డబ్బు లేక డబ్బులేకపోవటం సంభాషణను ప్రబలంచేస్తుందని పిల్లలు అర్థం చేసికొంటారు. ఈ "జీవితపెట్టె"లో పెంచబడిన వ్యక్తి తన ధనమును తేలికగా దేవుని ముందుంచు తాడు. ధనమును, లోక ప్రజల భక్తిగా దేవుడు ఎలా మారుస్తాడో చూడటం కష్టమేమి కాదు. వారి విలువ పద్ధతి అనైతికమైనది. లోతైన బైబిలు అధ్యయనము ద్వారా క్రైస్తవులు మన సమస్యలపై పనిచేయవచ్చును; ఇది లోతైన, విస్తృతమైన విశ్వాసమును పుట్టిస్తుంది. విశ్వాసము, దేవునికొరకైన మన ప్రేమను బలపరుస్తుంది.

మత్తయి 6:25-34 నందు వారి విశ్వాసము ద్వారా క్రైస్తవ తలిదండ్రులు ఇలాంటి సమస్యలపై పనిచేయవచ్చును. యేసు బోధలను నమ్మని ప్రజలు తమ కొరకు "పెద్ద కొట్లను" కట్టుకొనుటకు ప్రయత్నిస్తారు, భౌతిక వస్తువులు తమకు సంతోషం కలిగిస్తా యని అనుకొను ప్రజల దురాశను గురించి యేసు మాట్లాడుచున్నాడు. దురాశ తృప్తి పరచబడనేరదు. మన సహజ అవసరతల కొరకు తృప్తికలిగియుండుట యొక్క ఫలితము, సంతోషము. తృప్తిని కలిగించు సంతోషమును మనము వెదకలేము. ఒక క్రైస్తవుడు విచారముగా ఉన్నప్పుడు, ఏ సహజ అవసరము లేక అవసరములు, వేటి కొరకు తృప్తి కలుగునను నిరీక్షణ మనకు లేదో దానిని మనం గుర్తించవలసియున్నది. అనేక మందిలో, సహజ అవసరతలకు తృప్తి కలుగునను నిరీక్షణ లేకపోవుట వలన వచ్చు ఫలితము వ్యాకులత.

**5. ప్రేమ:** "యేసు-ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వానియొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము" యోహాను 14-23. 1 యోహాను 4:13-21 చూడండి.

దృఢమైన నీతిగల ప్రజలను ఇతరులు ప్రేమిస్తారు. యేసు నీతి సూత్రములను బోధించి, జీవించినాడు. ఆయన జీవమునకు వెలుగైయున్నాడు. "సత్యవర్తునుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడియున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగు నొద్దకు వచ్చును" యోహాను 3:21. దేవుడు ప్రేమాస్వరూపి. మనము దేవుని రాజ్యము నుండి దేవుని విడదీయలేము గనుక, ఆయన రాజ్యములోని జీవనియమము నుండి ప్రేమను వేరుపరచలేము. జీవనియమము, ప్రకృతి నియమమువలె ఎదుగుదలను వివరిస్తుంది. మన ఆత్మలు దేవుని ద్వారా ఎలా రూపింపబడినవో జీవనియమము వివరిస్తుంది. మనము ప్రేమించుటకు రూపింపబడి యున్నాము. మన "ఆత్మలు" రూపింపబడిన విధానములో, ద్వేషించుట యుక్తమైనది కాదు. అసహ్యించుకొనుట లేక ద్వేషించుట అనైతికము. దేవుని ప్రజలలో రాజ్యము ఉండుట అనగా యోహాను వ్రాసిన నాణ్యతతో రాజ్యము మరియు ఆ తరువాత ప్రేమ ఉన్నట్లయితే, కొంత స్థాయిలో అది మనలో కూడ ఉండాలి. క్రైస్తవుల ఉన్నతమైన లక్ష్యము మన శత్రువు లను ప్రేమించుట నేర్చుకొనుట. అది ఎన్నుకొను లక్ష్యము కాదు. ప్రేమను నేర్చుకొను మార్గము దానిని అభ్యసించటమైయున్నది (మత్తయి 5:44-48; 7:24; 1 యోహాను 2:3-6). ఇతరులతో కలిసి జీవిస్తుండగా ప్రేమను అభ్యసించుట నీతియుక్తమైయున్నది. ప్రేమించనందుకు క్షమించమని దేవుని అడుగుట వలన, మనలో ఆయన ప్రేమ యొక్క స్థాయి అభివృద్ధి చెందదు (2 పేతురు 1:7). ప్రేమ, విశ్వాసమువలె మన ప్రవర్తనలో బయలుపరచబడవలెను.

మన అనేక సహజ అవసరతల కొరకు తృప్తిని కనుగొనుటలో మన తలిదండ్రులు మనకు సహాయపడతారు కాబట్టి మనం వారిని నమ్ముతాము. మన ఘనత, మహిమ, సాంఘీక భద్రత మరియు మనలైంగిక అవసరతలకు తృప్తిని కనుగొనుటలో మన భార్య/భర్త కొంత వరకు సహాయపడతారు కాబట్టి వారిని ప్రేమిస్తాము. మన అవసర తలన్నింటి, తృప్తికొరకు ఆయన చేసిన ముందటి ఏర్పాట్లను నమ్మి, విశ్వసించినప్పుడు ప్రజలు దేవుని ప్రేమిస్తారు. "ఆదామునందు" మన అవసరతల కొరకు ఆత్మ సంబంధ మైన చట్టములను ఆయన మనకు ఇచ్చియున్నాడు. మనలను ఎలా ఎందుకు సృజించి నాడను దానినిగూర్చి దేవుని విశ్వసించకుండ మనము దేవుని ప్రేమిస్తున్నామని చెప్పుట, అబద్ధమాడటమే అవుతుంది. దేవుని కుటుంబములోని తమ సహోదరి, సహోదరులను ప్రేమిస్తున్నామని చెప్పుట, అబద్ధమాడటమే అవుతుంది. దేవుని కుటుంబములోని తన సహోదరి, సహోదరులను ప్రేమిస్తున్నామని చెప్పు క్రైస్తవులు, వారితో నీతియుక్త ముగా సహవసించకపోయినట్లయితే, వారు అబద్ధికులు. 1 యోహాను 4:19-21; ప్రకటన 21:8 చూడండి. "కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలు" అను నా పుస్తకములో నాలుగవభాగము, "సర్వోత్తమమైన మార్గము" అని పేరు పెట్టబడిన ఎనిమిదవ పాఠమును చూడండి. మరియు "యాకోబు, పేతురు, యోహాను వ్రాసిన పత్రికలు" అను నా పుస్తకము, మూడవ భాగము, "పరిపూర్ణము చేయబడిన ప్రేమ" అను నాలుగవ పాఠమును చూడండి. ఈ పుస్తకములన్ని ఇంగ్లీషు, తెలుగులో నా వెబ్‌సైట్ నందు ఉంచబడియున్నవి చూడండి. www. kingdomofchrist.info

**6. సువార్తీకరణ:** నశించనదానిని వెదకి రక్షించు ఆయన పనిలో చేరుటకు ఆయన ఆజ్ఞలకు విధేయత చూపుట ద్వారా మన అధిపతి, రక్షకుడు అయిన యేసుక్రీస్తును ప్రేమిస్తున్నామని మనము చూపిస్తాము. క్రైస్తవుల ఆత్మలవలెనే నశించినవారి ఆత్మలు కూడ అదే దేవుని దగ్గర నుండి వచ్చినవి. వారి ఆత్మలు "దేవుని పోలికగా పుట్టినవి" యాకోబు 3:9. అయితే, వారు ప్రస్తుతము వారి "ఆత్మలను" అభివృద్ధి పరచుకొనిన సంస్కృతే, వారి ఆత్మలపై ముద్రింపబడి ఉన్నది. లోకములో ఉన్న చాలా మంది మంచివారే. మంచివారు, వారికి ప్రయోజనకరముగా ఉన్నవారికి వీరూ ప్రయోజనక రముగా ఉంటారు. క్రైస్తవులు ఒక అడుగు ముందుకు వేసి, వీరి వ్యవహారాలలో ప్రజలందరితో నీతిగాను లేక న్యాయముగాను ఉంటారు. క్రైస్తవులవలె, లోకప్రజలు కూడ "మంచి చెడులు ఎరుగు" సామర్థ్యము కలిగి ఉన్నారు. వారు మంచిఅనుకొన్నది వారు

చేయనప్పుడు, వారి మనస్సాక్షి వారిపై తప్పుమోపుతుంది. వారి అంతరంగ పురుషుని ఘనత, మహిమ అను సహజ అవసరతల కొరకు తృప్తిని పొందు వారి వెదకులాటలో, దోషారోపణ వారి పతనానికి కారణమవుతుంది. లోక జనాభాలో అత్యధి కులు, తమ ప్రవర్తనకు సంబంధించి, దోషారోపణలను తప్పించుకొనుటకు "వాతవేయ బడిన మనస్సాక్షులు" కలిగి ఉన్నారు (1 తిమోతి 4:2). "వారైతే అంధకారమైన మనస్సు గలవారై తమ హృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానముచేత దేవునివలన కలుగు జీవములోనుండి వేరుపరచబడినవారై, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత ననుసరించి నడుచుకొనుచున్నారు" ఎఫెసీ. 4:18.

వారి ఘనత, మహిమ అవసరతలను తృప్తిపరచుకొనుటకు, "లోకరాజ్యపు" ప్రజలు, వారి శరీరముల ద్వారా సాధించిన వాటిపై ఆధారపడవచ్చును. ఇది కొంత కాలము వరకు పనిచేయవచ్చును; అయితే, "సర్వశరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వువలె ఉన్నది; గడ్డి ఎండును దాని పువ్వును రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును" 1 పేతురు 1:24. "ప్రభువు తన వాగ్దాన మును గూర్చి ఆలస్యము చేయువాడుకాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛ యింపక, అందురు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడైయున్నాడు" 2 పేతురు 3:9. "ఆయన (దేవుడు) మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నాడు" 1 తిమోతి 2:4. ఒక వ్యక్తి అగ్నిలోపడి కాలుతూఉండగా, మనము రక్షింప గలిగినప్పటికి, నిలువబడి చూస్తుండటం, లోక ప్రమాణమునుబట్టి న్యాయబద్ధము కాదు. లోకములో పరిపక్వత చెందిన ప్రజలు, సువార్త ద్వారా రక్షింపబడకపోయినట్ల యితే, నరకములో పడవేయబడతారని క్రైస్తవులు ఎరిగియున్నారు. మన నిరీక్షణను వారితో పంచుకొనకపోవుట అన్యాయము కాదా? "నశించిన దానిని వెదకి రక్షించుట"లో యేసుతో సహకరించుట, ప్రేమ యొక్క క్రమశిక్షణను అభ్యసించి, ప్రేమ అగుట, క్రైస్తవులకు ఒక మార్గమైయున్నది. మనము ప్రేమ అయిన తరువాత మన నిరీక్షణను పంచుకొంటాము. "యేసుక్రీస్తు ద్వారా దేవుని సువార్తీకరణ" అను నా పుస్తకమును చూడండి. మరియు "దేవుని రాజ్యము" అని పేరుపెట్టబడిన నా పుస్తకములో నాలుగవ భాగము, "సువార్తీకరణ" అను పద్నాలుగవ పాఠమును కూడ చూడండి.

"నశించిన దానిని వెదకి రక్షించు" లూకా 19:10, దేవుని ప్రస్తుత పనియొక్క సంక్షేపము క్రిందివ్వబడినది:

| **పని/పరిచర్య** | **లేఖనము** |
|---|---|
| యేసుక్రీస్తు ద్వారా దేవుని పరిచర్య | యోహాను 6:37-40 |
| యేసు పరిచర్య ప్రకటన | |
| "బీదలకు సువార్త ప్రకటించుట." | లూకా 4:18, 19 |
| యేసు బోధించిన శుభవార్త, దేవుని రాజ్యము | లూకా 4:43 |
| మన ప్రభువు అపొస్తలులకు మరియు ఇతరులకు దేవుని రాజ్యమును బోధించినాడు | అపొ. కార్య. 8:12; 20:25 |
| యేసు అపొస్తలులకు ఇచ్చిన పరిచర్య ప్రకటన:"మీరు యెరూషలేములోను....... భూదిగంతముల వరకును,నాకు సాక్షులైయుందురు." | అపొ. కార్య. 1:6-8 |
| అన్యుల యొద్దకు వెళ్ళమని యేసు, అపొస్తలుడైన పౌలుకు ఆజ్ఞ ఇచ్చియున్నాడు. | అపొ.కార్య. 26:16-18 |
| సంఘమునకు ఇచ్చుటకు యేసు అపొస్తలులకు ఇచ్చిన ఆజ్ఞ | మత్తయి 28:18-20 |
| వ్యక్తిగత సభ్యుల కొరకైన ఆజ్ఞ: "మీలో ఉన్న నిరీక్షణను గూర్చి........ సమాధానము చెప్పుట." | 1 పేతురు 3:13-16 |

**తక్కువ ఆధిక్యత గలవారిని ఆహ్వానించుము:** "అయితే నీవు విందుచేయునప్పుడు బీదలను అంగహీనులను కుంటివాండ్రను గ్రుడ్డివాండ్రను పిలువుము. నీకు ప్రత్యు పకారము చేయుటకు వారికేమియు లేదుగనుక నీవు ధన్యుడవగుదువు; నీతిమంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారము పొందుదువని చెప్పెను" లూకా 14:13,14.

ఆయన ప్రశ్న యొక్క నైతికతను గూర్చి కొంతమంది ప్రజలు యేసు జ్ఞానమును ప్రశ్నింప కోరుకొనవచ్చును. మనలో కొంతమంది అంగీకరించిన దానికంటె, అప్పగింప బడిన పని ఆత్మీయఎదుగుదల యొక్క ఉన్నతస్థాయికి సంబంధించినదై ఉండ వచ్చును. అది చాలా కష్టమని, లోక సంస్కృతికి బహుదూరమైనదని మనము చెప్ప వచ్చును; మనలను మనము "జ్ఞానులు, వివేకవంతులుగా" వర్గీకరించుకొనినట్లయితే, అది అలాగే ఉంటుంది. "అద్వితీయ దేవుని వలన వచ్చు మెప్పును కోరక యొకనివలన ఒకడు మెప్పుపొందుచున్న" యోహాను 5:44ట్లు ఉంటుంది. యేసు బోధించిన నాణ్య మైన ప్రేమను అభ్యసించి, జీవించి, మరణించుటకు నిర్ణయించుకొననట్లు ఉంటుంది (1 యోహాను 3:16). దురాశ పరులై-లోభత్వమును అభ్యసించు ప్రజలకు ఇది సాధా రణమైన ఆజ్ఞ. ఇది ఆదివారము ఉదయము "పుల్‌పిట్ బోధకుని" నుండి మనమిను నటువంటి,

సాధారణ హెచ్చరిక కాదని క్రైస్తవులు అర్థము చేసికొనవలసియున్నది. యేసు దేవుని రాజ్యమును గూర్చిన తన బోధలో ఈ నైతిక అంశములన్నిటిని చేర్చి యున్నారు.

క్రైస్తవుల విందుకు పేదలను ఆహ్వానించమను యేసు ఆజ్ఞ యొక్క సందర్భ మును గమనించండి. దయచేసి లూకా 14:7-11 చదవండి. ప్రముఖుడైన పరిసయ్యుని విందుకు యేసు ఆహ్వానింపబడియున్నాడు. "పిలువబడినవారు భోజనపంక్తిని అగ్ర పీఠములు ఏర్పరచుకొనుట చూచి ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను." దయచేసి, "యేసు ఉపమానములు" అని పేరు పెట్టబడిన నా పుస్తకము, మూడవ భాగము, "ఘనతనొందుట" అను నాలుగవ పాఠమును చూడండి. గౌరవప్రదమైన స్థానమును కోరుకొనినందుకు యేసు వారిని తిట్టలేదు. వారి స్వభావములోనే దేవుడు ఘనత మహిమ కొరకైన అవసరతను సృజించినాడని ఆయనకు తెలుసు. వారు కోరుకొనిన స్థానము పొందుటకు, ఒకవేళ వారు తమ సమకాలికుల ద్వారా గౌరవింప బడుటకు అర్హులైనట్లయితే, ఇతరుల ద్వారా ఎలా ఆహ్వానింపబడవచ్చునో ఆయన వారికి బోధించినాడు.

లూకా 14:12-14లో యేసు తన జీవ సూత్రములను ఒకమెట్టుపైకి తీసికొనివచ్చి నాడు. క్రైస్తవులు యేసు తన పరిచర్యలో ప్రకటించిన సూత్రములకు లోబడవలెను; మనకు తిరిగి దయచూపించని ప్రజలకు మనము సేవ చేస్తాము. ప్రముఖుడైన పరి సయ్యుడు తన తోటి వారిని ఆహ్వానించినాడు. లేవీయ యాజకత్వము క్రింద ఉన్న ప్రజలు అభ్యసించుటకు సిద్ధముగా లేని అభ్యాసములు క్రైస్తవులు నెరవేర్చుటకు ఇవ్వబడినవి. మత్తయి సువార్త ద్వారా యేసు క్రైస్తవులకు ఇలా చెప్పినాడు; "శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోక రాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను" మత్తయి 5:20. ఆయన లోబడి నట్లుగా "మనలను లోబడమని" యేసు క్రైస్తవులకు ఆజ్ఞాపించుచున్నాడు: "తప్పిదము నకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించిన యెడల మీకేమి ఘనము? మేలు చేసి బాధపడునప్పుడు మీరు సహించిన యెడల అది దేవునికి హితమగును; ఇందుకు మీరు పిలువబడితిరి. క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడల యందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను" 1 పేతురు 2:20, 21. లోబడుట న్యాయప్రవర్తనయైయున్నది. లోబడుటకు ఇష్టపడకపోవటం అనైతికము; అయినప్పటికి, లోక ప్రజలు ఇష్టపడక పోవచ్చును.

"వారి ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చిన వారుగా" ప్రజలందరిని అంగీకరిం చుట ఈ అంశములో ముఖ్యవిషయమైయున్నది. ఇది మన "ఆత్మలను" లోబరచు కొనుటను గూర్చినదైయున్నది. ఆ విధముగా, పక్షపాతము చూపుట అనైతిక ప్రవర్తన అవుతుంది. ప్రతి దిన జీవితములోని సవాళ్ళకు మనలను మనము లోబరచుకొనుట, మంచి నైతికతలతో నిండిన విలువ పద్ధతిలోనికి సాధారణీకరిస్తుంది. "కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడువాడు మీ యొద్ద నుండి పారి పోవును" యాకోబు 4:7. కాలములో ఈ విషయము నొద్ద దేవుని రాజ్యములోనికి మనమెలా తగియుంటాము అను దానిని గూర్చినది ఇది. సత్క్రియలు చేయుటకు కృపచేత రక్షింపబడిన పాపులము మనము. ఎఫెసీ. 2:8-10లో మూడు వచనములను దయచేసి చదవండి. కొంతమంది ప్రజలు, "సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము" అను పదవ వచనమును విడిచిపెట్టు పోకడ కలిగియున్నారు. మనము యేసు శిష్యులము. ఆయన నడిపింపు లేకుండ మనకు జీవమార్గము తెలియదు. కృప ద్వారా మనము దేవుని కుమారులమైయున్నాము; కాబట్టి, కృప ద్వారా మనము పొందిన దత్తపుత్రత్వములోనికి మనమెదగవలసియున్నది (1 పేతురు 2:2).

యేసు ఆజ్ఞలు, మోషే ధర్మశాస్త్ర సంబంధ ఆజ్ఞల వంటివి కావు. అవి "జీవని యమపు" ఆజ్ఞలు. మనము ప్రకృతి నియమములను అంగీకరించినట్లుగా వాటిని అంగీకరించవలెను- దేవుడు వస్తువులను ఈ విధముగానే నిర్మించియున్నాడు. దేవుడు సృజించిన విధానములోనే మనమున్నాము. మననుండి, యేసు లేక దేవుని దగ్గర నుండి వచ్చిన ప్రత్యక్ష ఆజ్ఞ ద్వారా మనము మన శత్రువును ప్రేమించలేము. మన ఆత్మీయ ఎదుగుదల కలసియున్న యేసు ఆజ్ఞలు, మొదట అభ్యసింపవలసినవై యున్నవి నశించిన వారిని ప్రేమించమను ఆయన ఆజ్ఞను మనము అంగీకరించి నప్పుడు, దేవుని రాజ్యము ప్రకటించుట ద్వారా దానిని చేస్తాము, అప్పుడు మనము నశించిన వారిని ప్రేమించు ఉద్రేక వైఖరిని అభివృద్ధి చేసికొంటాము. "నేను అందరి విషయము స్వతంత్రుడనైయున్నను ఎక్కువమందిని సంపాదించుకొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చేసికొంటిని" 1 కొరింథీ. 9:19 అని పౌలు చెప్పిన మాదిరిని మనము అనుసరిస్తాము.

ఈ సారి మన విందుకు "తక్కువ ప్రత్యేకత" కలిగినవారిని ఆహ్వానించుట, "అందరికి దాసుడగు"టను గూర్చిన అభ్యాసమవుతుంది. దానికి గ్రీకు మాట అగాపే నుండి తర్జుమా చేయబడిన నాణ్యమైన ప్రేమ అవసరమైయున్నది. (రోమా 5:6-8). దాని ఏకాగ్రతను, అన్వయింపును వెలికితీయుటకు, ఈ యోగ్యమైన ప్రేమకు బయటి స్పందన అక్కరలేదు. యేసు, తన తల్లి, శిష్యులు మరియు ఆయనను సిలువవేయమని రోమనులను వేడుకొనిన ప్రజల కొరకు మరణించినాడు. ప్రేమ పక్షపాతము చూపదు (యాకోబు 2:1-5). మన సహవాస పరిధిలోనికి "తక్కువ ఆధిక్యత ఉన్న వారిని ఆహ్వానించుట" మన ప్రేమను అభ్యసించటమైయున్నది. రాజ్యపు నీతి ప్రవర్తనను అభ్యసించుటకు, క్రైస్తవులకు, మనలో ప్రేమ ఉండుట కొరకు సవాలుతో కూడిన యేసు అభ్యాసములను అంగీకరించుట అవసరమైయున్నది.

మన విలువ పద్ధతి అనగా మన జీవితములోనికి ప్రేమ కూడ సాధారణీకరింప బడుతుంది. మనము మన శత్రువులను త్రోసివేయము. దేవుని కుమారుల యొక్క ఉన్నతమైన లక్ష్యమిది (మత్తయి 5:43-48). ఇతరుల కన్న అధికమైన దేవుని దీవెనలు కలిగియున్న క్రైస్తవులు, "గృహనిర్వాహకత్వపు" బాధ్యతను కలిగియున్నారు. ఇది మన జాబితాలో తరువాతి అంశమైయున్నది; అయితే దీనిలో అధిక భాగమును, క్రైస్తవ గృహనిర్వాహకత్వ అధ్యయనమునందు ఇంతకు ముందే చదివియున్నాము. మనలో విందివ్వగలిగిన స్థితిలో ఉన్నవారమే, అతిథులుగా పిలువబడతాము. ఇతరుల ప్రయోజనము కొరకు సమయము, శక్తి యొక్క మన ప్రయత్నము వృధాఅయినట్లయితే, "నీతిమంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారము పొందుదువు" లూకా 14:14 అని యేసు వాగ్దానము చేసిన దానిని దయచేసి గమనించుము. ఆయన వాగ్దానము "బైబిలు యుగాంత శాస్త్రము" యొక్క అంశమును పరిచయం చేస్తుంది.

యేసు తిరిగి వచ్చిన తరువాత ఏమి జరుగబోతుందో అను దానిని గూర్చిన అధ్యయనమే యుగాంత శాస్త్రము- లోక నాశనము; ప్రజలందరి తీర్పు; పరలోకము మరియు నరకము. ఈ అంశము మన నైతిక జాబితాలో లేదు ఎందుకంటె "అంత్య దినముల" అధ్యయనము వేదాంతవర్గమునకు చెందినది. అయితే, బైబిలు యుగాంత శాస్త్రమునందలి మన విశ్వాసము లేక అవిశ్వాసము, ఒక వ్యక్తి యొక్క "లోక దృక్ప థము"లో ముఖ్యభాగమై ఉంటుంది. "దేవుని రాజ్యము" అని పేరు పెట్టబడిన నా పుస్తకము, నాలుగవ భాగములో, ఒకటి నుండి ఎనిమిది పాఠములను చూడండి. "మనకంటె తక్కువ ఆధిక్యత కలిగిన వారికి" సేవచేయమని యేసు మనకిచ్చిన ఆజ్ఞను మనము అర్థము చేసికొనియుండగా, ఈ పాఠములో అంశములుగా వ్రాయ బడిన **"దేవుని రాజ్యపు ఇతర నైతికతలు,"** "మనలో" ఇంతకు ముందే జతచేయబడి యుండుట అసవరము. మనము యేసును ప్రేమించినట్లయితే, అయనకు విధేయుల మవుతాము; అదే సమయములో, విధేయత మనలను మనము ప్రేమించుకొను మార్గమవుతుంది. మన మనస్సులను, హృదయములను సంతోషముగా ఉండునట్లు ఎలా అభివృద్ధి పరచుకొనవచ్చునో అను దానిని గూర్చి యేసు క్రైస్తవులను వెలిగించి నందున; యేసును ప్రేమించుట, మనలను మనము, దేవుని మరియు ఇతర జీవాత్మ లను ప్రేమించుటతో సమానమవుతుంది.

**7. గృహనిర్వాహకత్వము:** "మిక్కిలి కొంచములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువ లోను నమ్మకముగా ఉండును; మిక్కిలి కొంచములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయముగా ఉండును. కాబట్టి మీరు అన్యాయపు సిరివిషయములో నమ్మకముగా ఉండని యెడల సత్యమైన ధనమును ఎవరు మీ వశము చేయును? మీరు పరుల సొమ్ము విషయములో నమ్మకముగా ఉండని యెడల మీ సొంతమైనది మీకు ఎవడిచ్చును?" లూకా 16:10-12.

మన భౌతిక వస్తు సంపదను ఎలా ఉపయోగిస్తామో, క్రైస్తవ గృహ నిర్వాహకత్వము అనగా అంతకంటె మరెక్కువని మనమర్థము చేసికొనియున్నాము. ప్రజలందరు సమాన అవకాశాలతో పుట్టలేదని సూచించబడినది; అవును, అయినా, అది మంచి గృహ నిర్వాహకుడిగా ఉండుటకు క్రైస్తవుల బాధ్యతను కోరుతుంది. రెండవ వర్గము వారికి చెందిన దానిపై పర్యావేక్షకులుగా చేయబడినవారే గృహనిర్వాహకులు. "లోకరాజ్య ప్రజల" మధ్యలో గృహనిర్వాహకుని స్థితి, ఉన్నత స్థాయి నైతికతలను కోరుతుంది. దేవుని రాజ్యములో మనము మంచి సేవకులు, చెడు సేవకులు అను మాటలతో ఆలోచిస్తాము. దేవుని రాజ్యము కొరకు లాభము సంపాదించుటకు, "తక్కువ, ఎక్కువ బాధ్యతలు" కలిగిన ప్రజలను వివరించుటకు యేసు రెండు ఉపమానములను ఇచ్చినాడు. దయచేసి, మత్తయి 25:14-30; లూకా 19:11-27 చదవండి. ఈ ఉపమా నములు క్రైస్తవుల ప్రస్తుత జీవితమును చిత్రిస్తున్నవి. మనమందరము పంచుకొనవలె నన్న సామర్థ్యములు క్రైస్తవులందరూ కలిగిఉన్నారు. పంచుకొనుట నీతిప్రవర్తనయై యున్నది. మన సొంత సామర్థ్యము ప్రకారము, మన తండ్రియైన దేవుడు మనకు వస్తువులను, అవకాశములను (తలాంతులు, మినాలు) ఇస్తాడు. రెండు ఉపమాన ములు, మన రాజైన యేసుక్రీస్తు తిరిగి వచ్చుట మరియు తీర్పు దినము, రెండింటిని కలిగి ఉన్నవి. తీర్పు దినమున అంశము, "క్రియలు, బహుమానము" అయిఉంటుంది. "యేసు ఉపమానములు" అను నా పుస్తకము, నాలుగవ భాగము, "క్రైస్తవుని యొక్క తీర్పునందలి వివిధ వ్యత్యాసములు" అను రెండవ పాఠమును చూడండి. క్రైస్తవులు "మనమెవరమో" అను దానిని, సాంఘికముగా, మానసికముగా మరియు ఆత్మీయ ముగా "మనమెక్కడున్నామో" అక్కడలేని ప్రజలతో పంచుటకొనుట మనము చూచాము. మన గృహనిర్వాహకత్వమునకు సంబంధించి ఇప్పుడు మనము "వారికి అవసరమైన వాటిని కలిగియున్నవారు మరియు కలిగిలేనివారి" యొక్క ఆర్థిక స్థితిని గూర్చి ఆలోచించుదము. పౌలు తిమోతికి చెప్పినాడు:

> *ఇహమందు ధనవంతులైనవారు గర్విష్ఠులు కాక, అస్థిరమైన ధనమునందు నమ్మిక యుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయ చేయు దేవుని యందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము. వారు వాస్తవమైనజీవమును సంపాదించుకొను నిమిత్తము, రాబోవు కాలమునకు మంచి పునాది తమ కొరకు వేసికొనుచు, మేలు చేయువారును, సత్క్రియలు అను ధనము గల వారును, ఔదార్య ముగలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము.* 1 తిమోతి 6:17-19

ఈ లేఖనము, ఈ పాఠములో చర్చించిన అనేక అంశములను ఏకముగా సమ కూరుస్తుంది. ఒక ధనవంతుడు, తన ధనమును మంచి పనులకు ఉపయోగిస్తే, అతడు/ఆమె ఉన్నత స్థాయి నైతికతలను నిర్వహిస్తున్నట్లు. ఈ పాఠములో నైతికతలను ఉపయోగించుటకు కారణము,

ఏ మార్గములో ఉన్న ప్రజలైనా దానిని అర్థము చేసికొంటారు. బైబిలు భాష మంచి చెడులతో ఉన్నది; కాబట్టి ఒక ధనవంతుడు, తన ధనమును ఇతరులతో పంచుకొనని అతడు/ఆమె చెడ్డవారు అవుతారు. "ధనము" అనేది సంబంధముగల పదమని గమనించండి. అతి పేదలైన ప్రజలు ఒక పరిస్థితిలో, వేరొక స్థలములో ప్రజలతో గల సంబంధములో ధనవంతులు కావచ్చును. దయచేసి, లూకా 16:1-13లోని యేసు ఉపమానమును చదవండి: దీనిలో యేసు ముగింపు ఏమిటంటే, మనము కలిగియున్న భౌతికవస్తు సంపద అంతటికి, దేవుడు హక్కు దారుడు. ఆయన వాటిని సృజించి, మన అవసరతల కొరకు మరియు మన గృహనిర్వా హకత్వమునకు అందుబాటులో ఉంచాడు. దేవుని కృపచేత మనము హక్కుకలిగియున్న ఏదో ఒకటి మనము కలిగియుండవచ్చును. లూకా 16:16 చూడండి. అది దేవుని హృదయములో ఒక స్థానమైయున్నది. యేసు తన తండ్రి ఇంటిలో, దేవుని పిల్లల కొరకు స్థలము సిద్ధపరచవెళ్ళియున్నాడు (యోహాను 14:1-4). "దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో, పునాదులుగల ఆ పట్టణము కొరకు అబ్రాహాము ఎదురు చూచుచుండెను" హెబ్రీ. 11:10. ప్రతి మానవుని ఆత్మ దేవుని దగ్గర నుండి వచ్చెను. విశ్వాసియైన క్రైస్తవుని ఆత్మ మన తండ్రి ఇంటిలో నివసించుటకు వెళుతుంది (హెబ్రీ. 3:6). ప్రజలు మనకు తిరిగి సహాయపడలేని, చెల్లించలేని - (అగాపే) ప్రేమను అభ్యసించుట ద్వారా వారికి సహాయపడునట్లు, మనము మన గృహనిర్వాహకత్వమును సాధనచేయుటకు యేసు మనకు ఆజ్ఞలు ఇచ్చియున్నాడు. ఈ "పని" పరలోకములో ఉండుటకు మనకు హక్కును కలిగిస్తుందా? బహుశా, కాదు; అయితే అది, "వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము రాబోవు కాలమునకు మంచి పునాది" అవుతుంది.

యేసు తన కొండమీద ప్రసంగపు ముగింపులో మాట్లాడిన పునాది ఇదే అయిఉన్నది. "వాస్తవ జీవమైన జీవితము" యొక్క అనేక సూత్రములను బోధించిన తరువాత, ఆయన ఇలా చెప్పియున్నాడు, "కాబట్టి ఈ నామాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును" మత్తయి 7:24. ఇప్పుడున్నటు వంటి అదే "ఆత్మ" తీర్పు దినమున ఉంటుంది. గట్టి పునాదితో ఉన్న "ఆత్మ" సాతానును ఎదిరించి నిలువబడగలుగుతుంది; అప్పుడు అతడు/ఆమె "పునరుత్థానమందు ఫలము" పొందుతారు. నాలుగు సువార్తలలో యేసు బోధించిన అంశములన్నిటిని మనము వినియుండలేదు; అయితే మనమాలోచించిన నైతికతలు, ఇతరులకు "ఉప్పు వెలుగుగా" ఉండుటకు క్రైస్తవులను బలపరచు శక్తు లవుతాయి.

**8. దేవదూషణ:** "కాబట్టి నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు చేయు ప్రతి పాపమును దూషణయు వారికి క్షమింపబడును గాని ఆత్మ విషయమైన దూషణకు పాప క్షమాపణలేదు" మత్తయి 12:31.

లోక ప్రమాణమును బట్టి పండితులైనవారు ఈ లేఖనమును గూర్చి ఎన్నో పుస్త కాలు వ్రాసినారు; అయితే, పరిశుద్ధాత్మ పాత్ర ఏమిటో మొదట మనము అర్థము చేసికొనక పోయినట్లయితే, యేసు తన మనస్సులో ఏమి కలిగియున్నాడో మనమర్థము చేసికొనలేకపోవచ్చును. ఈ అధ్యయనమును ప్రారంభించుటకు మంచి స్థానము రోమా ఎనిమిదవ అధ్యాయములో ఉన్నది. యేసు, దేవుని పిల్లలను గృహమునకు తీసికొన వచ్చు దేవుని ప్రణాళికలో, పరిశుద్ధాత్మ యొక్క పాత్రకు న్యాయము చేకూర్చుటకు ఈ పాఠములో మనకు స్థలము సరిపడాలేదు. మనలను పరిశుద్ధపరచు పాత్రలో పరిశుద్ధాత్మను గూర్చిన మన వ్యక్తిగత సొంత అవగాహన తరువాత, "ఆత్మ విషయమైన దూషణకు" పాల్పడు వారిని గూర్చి యేసు చెప్పిన దానిని బాగా అర్థము చేసికొంటాము. దయచేసి, "దేవుని రాజ్యము" అను నా పుస్తకము, ఐదవ భాగములో ఏడవ పాఠమును చూడండి.

ఈ "లోకరాజ్యము"లో పరిపక్వత చెందిన ప్రజలు, తిరిగి జన్మించకపోయినట్ల యితే, దేవుని నిత్యరాజ్యములో భాగము కాలేరు (యోహాను 3:3-8). ఈ ప్రజలు ఆత్మ సంబంధమైన విషయములు గ్రహించలేకపోవుట వలన లేక వారు చూడలేని వాటిని గూర్చి జాగ్రత్త పడకపోవుట వలన, వారు పరిశుద్ధాత్మతో సంబంధము కలిగి ఉండరు. పరిశుద్ధాత్మను దూషించువారు ఈ ప్రజలు కారు. ఆత్మ సంబంధమైన తత్వములను విశ్వాసము ద్వారా మాత్రమే గ్రహించగలము. అయితే దేవుని వాక్యము చదువుట ద్వారా విశ్వాసము వస్తుంది. కొరింథు సంఘములోని కొంతమంది సభ్యులు, దేవుని రాజ్యములోని ఆత్మీయ జీవితముతో మరియు పరిశుద్ధాత్మ సహవాసముతో సంబంధమును కోల్పోయినారు. 1 కొరింథీ. 3:1-4; 4:18-20 చూడండి.

యేసు ప్రత్యక్ష శ్రోతలు యూదులైయున్నారు (మత్తయి 12:22, 23; మార్కు 3:20-30; లూకా 12:1-10). వారు పరిశుద్ధాత్మతో వ్యక్తిగత సంబంధము కలిగి ఎప్పుడూ ఆనందించలేదు. బాప్తిస్మమిచ్చు యోహాను, పరిశుద్ధాత్మ ప్రత్యక్షతను గూర్చి యూదు లకు ప్రకటించినాడు (మత్తయి 3:11). క్రొత్తజన్మ క్రమములో పరిశుద్ధాత్మ పాత్రను గూర్చి యేసుక్రీస్తు వివరించినాడు: "ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది" యోహాను 3:5-8. పరిశుద్ధాత్మతో మన సహవాసమును బట్టి క్రైస్తవులు దేవుని కొరకు జీవించువారైయున్నారు (రోమా 6:11; 2 కొరింథీ. 13:14; 1 యోహాను 3:24). యూదుల పాలక వ్యవస్థలో అధికారియైన నీకొదేము, ప్రజలు తిరిగి జన్మించు టను గూర్చి ముందుగా ఎరిగియుండలేదు (యోహాను 3:1-4). యేసు ఎవరిని సంబోధిస్తున్నాడో, ఆ పరిసయ్యులు, యోహాను బాప్తిస్మమును గాని లేక నజరేయుడైన యేసు దేవుని కుమారుడైన క్రీస్తని తాను చెప్పుకొనిన దానిని గాని అంగకరించలేదు (లూకా 20:1-7). పరిసయ్యులు వ్యక్తిగతముగా పరిశుద్ధాత్మతో సంబంధము కలిగిలే నప్పటికి, "దేవుని ఆత్మ వలన నేను

దయ్యములను వెళ్ళగొట్టుచున్నాను" మత్తయి 12:28 అని యేసు వారితో చెప్పినాడు. పరిశుద్ధాత్మను దూషించుట యూదులకు సాధ్యమే, అయితే వ్యక్తిగత విధానములో కాదు. "ఒకరిపై ఒకరను" ఆధారముతో పరిశుద్ధాత్మను దూషించుటను గూర్చి యేసు మాట్లాడుతున్నట్లయితే, ఆయన క్రైస్తవు లను కూడ తన మనస్సులో కలిగియుండి ఉండవచ్చును.

క్రైస్తవులు తిరిగి జన్మించనంతవరకు పరిశుద్ధాత్మ మనుష్యులతో సహవాసము చేయడు (యోహాను 7:37-39). మత్తయి 12:31; మార్కు 3:29; లూకా 12:10లోని యేసు ప్రకటన క్రైస్తవుల ప్రయోజనము కొరకు సువార్తలలో వ్రాతపూర్వకముగా ఉంచబడి యున్నదని మనము ముగింపునకు రావచ్చును. అలాగయితే, "కొందరు పరిశుద్ధాత్మను ఎలా దూషించగలరు?" అని మనము అడుగవచ్చును. పరిశుద్ధాత్మను దూషించటం అనైతికమని మనమందరము ఖచ్చితముగా అంగీకరిస్తాము. వాస్తవానికి, ఇది దుర్మార్గము; దానిలో మనకు ఇహమందైనను, పరమందైనను పాపాక్షమాపణ ఎన్నటికిని కలుగదు. blasphemeo (బ్లాస్‌పెమియో) అను గ్రీకు మాట నుండిదూషణ అను మాట తర్జుమా చేయబడినది. దుష్టమాటలతో గాయపరచుట అని దాని అర్థము. అన్ని లేఖనములలో చేసినట్లే, మనము సందర్భమును ఆలోచన చేయుదము. వాక్య భాగము యొక్క భావమును గూర్చి చదువుట కొరకు ఇది హద్దులను నియమిస్తుంది. అయినప్పటికి, పరిశుద్ధాత్మను దూషించుటను గూర్చి యేసు ప్రకటన ఒంటిగా నిలు స్తుంది. మరో విధముగా, సందర్భము అవసరములేని ఆజ్ఞ అది.

అయినను, ఇంకా, మత్తయి 12:22-31లో సందర్భమును గమనించుట ప్రయోజనకరమైయున్నది. చెవిటి, మూగవానినుండి యేసు దయ్యమును వెళ్ళగొట్టినాడు. "పరిసయ్యులు ఆ మాట విని-వీడు దయ్యములకు అధిపతియైన బెయెల్జెబూలు వలననే దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడు గాని మరియొకనివలన కాదనిరి" మత్తయి 12:24. 25-29 వచనములలో వారి సొంత ప్రకటనను వారికి విరుద్ధముగా త్రిప్పిన తరువాత, "మనుష్యకుమారునికి విరోధముగా మాటలాడు వానికి పాపక్షమాపణ కలదు గాని పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడువానికి, ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను పాపక్షమాపణ లేదు"32వ. అని యేసు ప్రకటించినాడు. మన కొరకు సువార్తలలో తెలియజేయబడిన యేసు ప్రకటన వాస్తవికతను క్రైస్తవులు తీవ్రముగా ఆలోచించవలసియున్నది. సరియైన ఊహ ఏమంటే, క్రైస్తవులు పరిశుద్ధాత్మను దూషించు స్థితిలో ఉన్నారు. మనము చదువుచున్న లేఖనములు పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపింపబడినవి (2 తిమోతి 3:16, 17). మన క్రొత్తజన్మ యొక్క చివరి దశలో దేవుని మనస్సులో నుండి మన పాపములు తీసివేయబడిన తరువాత, పరిశుద్ధాత్మతో మన సహవాసమును బట్టి దేవునితో జీవింపచేయబడినాము (రోమా 6:4). మనలను పరిశుద్ధపరచి, దేవుని కుమారులుగా అభివృద్ధిపరచుటకు, పరిశుద్ధాత్మ ప్రతి గంట మనలను నడిపిస్తున్నాడు. రోమా 8:1-27 చదవండి.

చేరియున్న అన్ని పక్షములవారి వంతుగా, ఉన్నతమైన నైతిక ప్రవర్తనకు అవసరమైన రాజ్య అంశములు మరి రెండింటిని మనము ఆలోచన చేయుచుండగా ఈ ఆలోచనను మన మనస్సునందుంచుకొందము.

**9. వివాహము:** "కాబట్టి వారికను ఇద్దరు కాక ఏకశరీరముగా ఉన్నారు. గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచ కూడదని చెప్పెను" మత్తయి 19:6.

యేసు మరియు దేవుని రాజ్యపు సంస్కృతిలో, దేవుడు ఏకము చేసిన దానిని, "మానవజ్ఞానము" ద్వారా విడదీయుట అనైతికము. పైన చెప్పిన లేఖనము పరిశుద్ధాత్మ ద్వారా మత్తయికి యివ్వబడింది. మత్తయి వ్రాసిన దానిని ప్రజలు అర్థము చేసికొని దేవుడు ఏకము చేసిన దానిని విడదీయు ప్రయత్నము చేసినప్పుడు వారు పరిశుద్ధాత్మ యొక్క మాటలను దూషిస్తున్నారు. పరిశుద్ధాత్మ మాటలను దూషించటం యేసు మనస్సులో ఉండి ఉండదు అయితే, క్రైస్తవులు నీతి సూత్రములను అర్థము చేసికొని, అనైతిక సూత్రములను అభ్యసించినప్పుడు, వారు భయంకరమైన ఆత్మీయ అపదలో ఉంటారు (2 పేతురు 2:17-22). సమస్య ఏమంటే మన హృదయ కాఠిన్యము. వారికి తెలిసిన మంచిని ఉల్లఘించిన వ్యక్తులు తమ మనస్సాక్షులను ఉల్లం ఘిస్తున్నారు. వారి ప్రవర్తనను వారి మనస్సాక్షి అంగీకరింపదు; కాబట్టి, ఈ వ్యక్తులు మారుమనస్సు పొందాలి లేక తమ హృదయములను కఠినపరచుకోవాలి. తను పూర్తిగా అర్థము చేసికొనిన రాజ్యపు జీవిత సూత్రములను ఉల్లఘించిన క్రైస్తవుడు, దోషా రోపణకు విరోధముగా తన హృదయమును కఠినపరచకొనవచ్చును లేక సూత్రములను మార్చు పద్ధతిని కనుగొనవచ్చును. ఎంతో కాలమునుండి తమ హృదయములను కఠినపరచుటకు ఎన్నుకొనిన వ్యక్తులు, మారుమనస్సు పొందనశక్తులవ్వవచ్చును. దయచేసి హెబ్రీ. 6:4-6; 12:14-17 చదవండి.

తాము నమ్మినది సత్యమనుకొని, మారుమనస్సు పొందుటకు ఇష్టపడక దానిని మార్చవలెనని చూచువారు, తరచుగా లేఖనములు కాలము చెల్లినవని తీర్మానించు మతనాయకుల వైపునకు తిరుగుతారు. వాస్తవమేమింటే, వివాహములో ఒక పురుషుడు ఒక స్త్రీ జతపరచబడుటను గూర్చి లేఖనములు చాలా స్పష్టముగా ఉన్నవి. మన జీవితములను గూర్చి ప్రతిదినము దేవుని వాక్యమును చదువుటకు ప్రజల కొరకు లేఖనములు వ్రాయబడినవి. దేవుడు మనతో మాట్లాడుట వినుటకు మనకు మధ్యవర్తి అక్కరలేదు. మత్తయి 5:31, 32; 19:3-13; రోమా 7:1-3; 1 కొరింథీ. 7:1-17, 36-40 చదవండి. దయచేసి "కొండమీద ప్రసంగము" అను నా పుస్తకము, మూడవ భాగములో, "వ్యభిచారం మరియు పరిత్యాగం" అను మూడవ పాఠమును మరియు "కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలు" అను పుస్తకములో, నాలుగవ భాగము, "మానవాళి యొక్క లైంగిక భావోద్రేకం" అను మొదటి పాఠమును చూడండి.

**10. అన్యులు:** "అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను నీవు సకల ప్రజల యెదుట సిద్ధపరచిన నిరీక్షణ నేను కన్నులారా చూచితిని" లూకా 2:29-32.

దయచేసి "వాగ్దాన నిబంధన" అను ఆరవ పాఠమును మరల చదవండి. ఈ వరుస పాఠముల ద్వారా మనము ఈ కథను అనుసరించియుండుట వలన, కొర్నేలీ ఇంటివారితో తన మీటింగులను గురించి పేతురు వివరించిన తరువాత, యెరూష లేములోని సంఘము చెప్పిన దానికి ఎక్కువగాని, తక్కువ గాని మనము చెప్పకూడదు. "వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక అట్లయితే అన్యజనుల కును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసియున్నాడని చెప్పికొనుచు దేవుని మహిమపరచిరి" అపొ. కార్య. 11:18. పౌలు, బర్నబాలు వారి మొదటి సువార్త ప్రయాణములో ఈ సందేశమును ప్రకటించినారు. తిరిగి అంతి యొకయకు వచ్చి నప్పుడు, "వారు వచ్చి, సంఘమును సమకూర్చి, దేవుడు తమకు తోడైయుండి చేసిన కార్యములన్నియు, అన్యజనులు **"విశ్వసించుటకు ఆయన ద్వారము"** తెరచిన సంగతియు వివరించిరి" అపొ. కార్య. 14:27.

యేసు అన్యుల కొరకు వెలుగుగా ఉండునట్లు అపొస్తలుడైన పౌలును పంపి నాడు. అన్యులకు విశ్వాస ద్వారాము తెరచుట ద్వారా పౌలు తన, "రక్తసంబంధులకు రోషము పుట్టించి, వారిలో కొందరినైనను రక్షింపవలెనని" రోమా 11:13, 14 నిరీక్షించి నాడు. విచిత్రమేమిటంటే, అపొస్తలుడైన పౌలుగా తెలియబడి మారుమనస్సు పొంది, భక్తిగలిగి, యూదులలో పరిసయ్యుల తెగకు చెందిన సౌలును అన్యులకు సువార్త ప్రకటించుటకు యేసు పంపియున్నాడు. అయినప్పటికి, అన్యులకు మొదటి బోధకు డుగా, మోషే ధర్మశాస్త్రమునందు భక్తి విశ్వాసములుగల పేతురును ఆయన పంపియు న్నాడు (అపొ. కార్య. 10:39-44; ఫిలిప్పీ. 3:3-6). తన తండ్రి కొరకు ప్రత్యేకమైన యూదులు, అన్యుల సంఘమును కట్టుటకు యేసు కోరుకొనలేదనునది స్పష్టము. ఆది. 12:1-3లో అన్యదేశముల నుండి యాకోబు ద్వారా అబ్రాహాము సంతానమును దేవుడు ప్రత్యేకపరచినాడు. అపొస్తలుడైన పౌలుకు బయలుపరచబడు వరకు, అన్యు లకు దేవుడు ఏమి చేయవలెనని అనుకొనినాడో అది మర్మముగా ఉంచబడినది. తాను ఏర్పరచిన నీతికి దేవుడు విశ్వాసముగా ఉన్నాడు (రోమా 3:1-8). ఆయన పక్ష పాతము చూపడు (రోమా 3:31-37). బయలు పాటు:

> *ఈ మర్మమేదనగా-అన్యులు సువార్తవలన యేసుక్రీస్తునందు యూదులతో పాటు సమానవారసులును, ఒక శరీరమందలి సాటి అవయవములును, వాగ్దానములో పాలివారునై యున్నారనునదియే.* ఎఫెసీ. 3:6

**11. నాయకత్వము:**

> *తండ్రి తన చేతికి సమస్తమును అప్పగించెననియు, తాను దేవుని యొద్ద నుండి బయలు దేరి వచ్చెననియు, దేవుని యొద్దకు వెళ్ళవలసియున్నదనియు యేసు ఎరిగి భోజన పంక్తిలో నుండి లేచి తన పై వస్త్రము అవతల పెట్టివేసి, యొక తువాలు తీసికొని నడుమునకు కట్టుకొనెను. అంతట పళ్లెములో నీళ్లుపోసి శిష్యుల పాదములు కడుగుట కును, తాను కట్టుకొనియున్న తువాలుతో తుడుచుటకును మొదలుపెట్టెను.* యోహాను 13:3-5

ప్రతి సంఘములోను పెద్దలు ఉండునట్లు ఏర్పాటు చేసిన యేసుక్రీస్తు యొక్క ప్రణాళికను తీసివేయుట ద్వారా "క్రైస్తవ లోకమని పిలువబడునది" దేవుని జ్ఞానమును ప్రశ్నించినది. అపొ. కార్య. 14:23 చూడండి. ఈ విధానములో వారు "తువాలు పళ్ళెము" అను మనస్తత్వమును, "అగ్రపీఠము" అను మనస్తత్వమునకు మార్చినారు. అగ్రపీఠపు నాయకత్వము అనైతికము; అయితే ఈ రకపు నాయకత్వమును, లోక రాజ్యములో మన మంచి కొరకు మరియు "కీడు చేయువాని మీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతికారము చేయు" రోమా 13:1-7టకు దేవుడు ఉపయోగించినాడు. రాజకీయ మనస్సు గల మత నాయకుల ద్వారా "కాపరి మనస్తత్వ" నాయకత్వము తీసివేయబడుట, క్రొత్తనిబంధన గ్రంథకర్తలకు పదే పదే ఇచ్చిన పరిశుద్ధాత్మ మాటలకు విరోధముగా దూషించు క్రియ అవుతుంది. తీతు మరియు తిమోతికి అపొస్తలుడైన పౌలు ఇచ్చిన ఆజ్ఞలను మత నాయకులు అర్థము చేసికొనియున్నారు గనుక ఇది దూషణ అవుతుంది. 1 తిమోతి 3:1-8; తీతు 1:5-9 చూడండి. సంఘ ప్రభుత్వమునకు సంబంధించి "వ్రాయబడిన వాటిని" దాటి వెళ్ళిపోయిన అబద్ధ బోధకుల ద్వారా మత గుంపులలోని సభ్యులందరు నియంత్రించబడు తున్నారు (1 కొరింథీ. 4:6; 2 పేతురు 2:1). కాబట్టి, నీతి అనునది సంఘ ప్రభుత్వమునకు సంబంధించిన విషయము కాదు. ప్రజలకు తెలిసియుండి దేవుని చిత్తమును చేయుటకు తిరస్కరించినప్పుడు, వారు ఇష్టపూర్వకముగా పాపము చేస్తున్నారు. సంగతి, పరిస్థితిని లోకము గమనించి నట్లుగా, అనైతిక అభ్యాసమును చేయుటను గూర్చినదైయున్నది. మన రాజు యొక్క "తువాలు పళ్లెము" అను మనస్తత్వముగల నాయకత్వమును మార్చుట, క్రీస్తు మరియు దేవుని రాజ్యము యొక్క సంస్కృతి ప్రకారము ఇష్టపూర్వక పాపమైయున్నది. నా పుస్తకములు, "యేసుక్రీస్తు ద్వారా దేవుని సువార్తీకరణ" మొదటి భాగము, మొదటి పాఠము 6, 7, 8 పేజీలు మరియు "దేవుని రాజ్యము" నాలుగవ భాగము, "సంఘ ప్రభుత్వము" అను పదమూడవ పాఠమును చూడండి.

> *మనము సత్యమును గూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపమునకు బలి ఇకను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును.*
> హెబ్రీ. 10:26, 27